ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం


PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 16-01- 2025 సంపుటి: 15 , సంచిక: 287, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## బీఆర్ఎస్ నుంచి మేం నేర్చుకోవాల్సింది ఏమీ లేదు



### ఆరెస్సెస్ భావజాలంతో ప్రజల్లోకి వెళ్లడానికి బీఆర్ఎస్ యత్నం

**కాంగ్రెస్‌పై బీజేపీ చేసే ఆరోపణలే ఆ పార్టీ తెలంగాణలో చేస్తోంది**

**కాంగ్రెస్ కొత్త కార్యాలయం దేశ ప్రయోజనాలకు వేదిక కానుంది**

**కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఎం**

**హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, దామోదర**

న్యూఢిల్లీ, జనవరి 15 : బీఆర్ఎస్ పార్టీ 'బీఆరెస్సెస్'గా మారిందని, ఆరెస్సెస్ భావజాలంతో ప్రజల్లోకి వెళ్లేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీజేపీ ఏ ఆరోపణలు చేస్తోందో.. తెలంగాణలో బీఆర్ఎస్ కూడా అవే ఆరోపణలు చేస్తోందన్నారు. బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ చెప్పినట్లు ఆరెస్సెస్‌తో కాంగ్రెసది సిద్ధాంతపరమైన వైరుధ్యమని చెప్పారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆరెస్సెస్ ఏనాడూ, ఎలాంటి పోరాటం చేయలేదని, ఆ సంస్థలోని వ్యక్తులు ఎలాంటి త్యాగాలు చేయలేదని విమర్శించారు. స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రశంసించేందుకు, ప్రజలకు చెప్పేందుకు ఆరెస్సెస్ సిద్ధంగా లేదని, స్వాతంత్ర్య పోరాటాన్ని వక్రీకరించడమే వాళ్ల వాస్తవ సిద్ధాంతమని విమర్శించారు. ఆర్ఎసఎస్ చీఫ్ మోహన్ భాగవత్ వ్యాఖ్యలు కూడా అందుకు నిదర్శనమని, స్వాతంత్ర్య పోరాటంతో వాళ్లకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. మోహన్ భాగవత్ ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపనతోనే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోం

### ఫార్ములా-ఈ రేస్ కేసులో సుప్రీం కోర్టు కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్



న్యూఢిల్లీ, జనవరి 15: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను విచారించేందుకు సుప్రీం కోర్టు నిరాకరిం చింది. దీంతో క్వాష్ పిటిషన్‌ను కేటీఆర్ వెనక్కి తీసుకున్నారు. ఫార్ములా ఈ కార్ రేసులో హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేస్తూ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను వేశారు. దీనిపై బుధవారం సుప్రీం ధర్మాసనం ముందు విచారణకు రాగా.. కాసేపటి క్రితమే వాదనలు ముగిశాయి. అయితే ఈ వ్యవహారంలో సుప్రీంలో కేటీఆర్‌కు నిరాశే ఎదురైంది. హైకోర్టు ఆదేశాల్లో జోక్యం చేసుకోబోమని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. విచారణలో భాగంగా కేటీఆర్ తరపున న్యాయవాది సిదార్థ వాదనలు వినిపించారు. ఈ ఫార్ములా కారు రేసు కేసులో హెచ్ఎండీఏను, ఇతరులను పేర్కొనలేదని కేవలం ఇద్దరు అధికారులను, కేటీఆర్‌ను మాత్రమే నిందితులుగా చేర్చారని కోర్టు ముందు ప్రస్తావించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు కేసు అని.. కేటీఆర్ ఒక్క రూపాయి తీసుకున్నారని ఎవరూ చెప్ప డం లేదని న్యాయవాది తెలిపారు. ఇలాంట ప్పుడు అవినీతి నిరోధక చట్టంలోని 13(1)ఏ ఎలా వర్తిస్తుందని.. ఇందులో పీసీ యాక్ట్ 13(1A) వర్తించనే వర్తించదని కేటీఆర్ తరపు న్యాయవాది వాదించారు. వెంటనే జోక్యం చేసుకున్న జస్టిస్ బేలా త్రివేది.. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి జోక్యం చేసుకోబోమని స్పష్టం చేశారు. దీంతో ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో కాస్త ఊరట లభిస్తుందని భావించిన కేటీఆర్‌కు ఎదురుదెబ్బే తగిలింది. సుప్రీం నిర్ణయంతో ఈ కేసులో ఏసీబీకి మరింత దూకుడు పెంచే అవకాశం ఉంది. అయితే కేటీఆర్ కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం కూడా సుప్రీంలో కేవియట్ పిటిషన్‌ను దాఖలు చేసిం ది. ఒకవేళ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే.. విచారణ సందర్భంగా ముందు తమ వాదనలు వినాలని తెలంగాణ ప్రభుత్వం కేవియట్ పిటిషన్‌ను ముందస్తుగానే దాఖలు చేసింది. హైకోర్టులో క్వాష్ పిటిషన్ నిరాకరణకు గురైన ప్పటికీ.. సుప్రీం స్టే విధిస్తుందని కేటీఆర్ భావించినట్లు తెలుస్తోంది.కానీ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌లో తాము జోక్యం చేసుకునేది లేదని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పడంతో ఏసీబీ మరోసారి నోటీసులు ఇస్తే ఆ విచారణకు కేటీఆర్ ఖచ్చితంగా హాజరుకావాల్సి ఉంటుంది.

## రాష్ట్ర మంత్రి, బీజేపీ ఎంపీ మధ్య పసుపు బోర్డు క్రెడిట్ వార్



**రాష్ట్రం లేఖల వల్లే బోర్డు వచ్చిందన్న తుమ్మలపై అర్వింద్ ఫైర్**

**వయసు మీదపడ్డా ఆయనకు చిలిపి చేష్టలు పోలేదంటూ వ్యాఖ్య**

**బండి చక్రంపై వాలిన ఈగ ఆ చక్రాన్ని తిప్పినట్టా అని ఎద్దేవా**

**ఇంత దిగజారుడు భాషనా? సభ్యత కాదని తుమ్మల సీరియస్**

హైదరాబాద్, జనవరి 15 (ప్రజాకలం ప్రతినిధి): జాతీయ పసుపు బోర్డు ప్రారంభం నేపథ్యంలో కాంగ్రెస-బీజేపీల మధ్య క్రెడిట్ వార్ మొదలైంది.. తమ ప్రభుత్వం లేఖ రాయడం వల్లే పసుపు బోర్డు ఏర్పాటు సాధ్యమైందని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తుమ్మలకు వయసు మీద పడ్డా చిలిపి చేష్టలు పోలేదన్నారు. ఆయన్ను బండి చక్రంపై వాలిన ఈగతో పోల్చారు. దీనిపై తుమ్మల తీవ్రంగా స్పందించారు. అర్వింద్ వ్యాఖ్యలు అభ్యంతరకరం, ఆక్షేపణీయమని బుధవారం ఓ బహిరంగ లేఖలో పేర్కొన్నారు. ఇంత దిగజారుడు భాష నా..? ఇది సభ్యత కాదంటూ ఫైర్ అయ్యారు. తన రాజకీయ జీవితం, వ్యక్తిత్వం గూర్చి బీజేపీ సీనియర్లను అడిగి తెలుసుకోవాలన్నారు. పరిపక్వత లేని మాటలు మాట్లాడకుండా కాస్త సహనంతో రాజకీయ పరిజ్ఞానంతో మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు.

**నా జీవితం తెరిచిన పుస్తకం: తుమ్మల**

'1983 నుంచి ఇప్పటివరకు నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. పదవుల కోసం, పార్టీ టికెట్ల కోసం ఏనాడు కూడా ఏ నాయకుడి వద్దకెళ్లి నేను మోకరిల్లింది లేదు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రతిక్షణం ప్రజాహితం కోసమే పనిచేశాను. ఎన్టీఆర్ నుంచి రేవంత్‌రెడ్డి వరకు... ఏ సీఎం క్యాబినెట్‌లో పనిచేసినా.. రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, పేదల కోసం పనిచేయటమే తప్ప మరో ఎజెండాతో పనిచేయలేదు. నేను ఏ పార్టీ గుమ్మం ముందు, ఏ నాయకుడి వద్ద సాగిలపడలేదు. ఉమ్మడి రాష్ట్రంలో అయినా, తెలంగాణలో అయినా ఏ మూలకు వెళ్లినా అక్కడి అభివృద్ధి ఆనవాళ్లలో నా గుర్తులు కనిపిస్తాయి. మీరు (అర్వింద్) పుట్టి పెరిగిన నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు కౌలాసనాలా నుంచి గుత్ప లిఫ్ట్ ఎత్తిపోతల వరకు.. ఉమ్మడి రాష్ట్రంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జరిగినవే. ఆ సమయంలో మీ నాన్న డీఎస్ ఉన్నారు.. మీరు ఎక్కడ, ఏ పార్టీలో ఉన్నారో కూడా నాకు తెలియదు.

తరువాయి 2వ పేజీలో...

## హైకోర్టు తాత్కాలిక సీజేగా జస్టిస్ సుజాయ్ పాల్



### రాష్ట్రపతి ఆమోదం.. న్యాయశాఖ ఉత్తర్వులు

**హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జిలు - కేంద్రానికి కొలీజియం ప్రతిపాదనలు**

హైదరాబాద్, జనవరి 15 (ప్రజాకలం ప్రతినిధి): తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా జస్టిస్ సుజాయ్‌పాల్‌ను రాష్ట్రపతి నియమించారు. ఈ నియామకాన్ని నోటిఫై చేస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీచేసింది. అలోక్ అరాధే.. బాంబే హైకోర్టు సీజేగా బదిలీ అయిన నేపథ్యంలో తదుపరి సీనియర్ జడ్జి అయిన జస్టిస్ సుజాయ్‌పాల్‌ను తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జస్టిస్ సుజాయ్ పాల్ 1964లో జన్మించారు. 1990లో మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకుని.. సివిల్, పారిశ్రామిక, సర్వీస్, కాన్స్టిట్యూషనల్ లా తదితర విభాగాల్లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2011లో మధ్యప్రదేశ్ హైకోర్టు జబల్‌పూర్ బెంచ్‌లో న్యాయమూర్తిగా నియమితుల య్యారు. 2014లో శాశ్వత న్యాయమూర్తి అయ్యారు. గతేడాది మార్చి 26న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. కాగా, తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నలుగురు న్యాయమూర్తులు నియామకం కానున్నారు. సీనియర్ న్యాయాధికారులు రేణుక యార, నందికొండ నర్సింగ్‌రావు, ఈ తిరుమల దేవి, బీఆర్ మధుసూదన్‌రావును హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫార్సు చేసింది. వీరి నియామకాలకు రాష్ట్రపతి ఆమోదం లభించగానే వీరు ప్రమాణ స్వీకారం చేస్తారు. రేణుక యార ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా, నందికొండ నర్సింగ్‌రావు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, ఈ తిరుమలదేవి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా పనిచేస్తున్నారు.

తరువాయి 2వ పేజీలో...

## కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట గట్టిగా వాదనలు వినిపించాలి

**నీటి కేటాయింపులపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన**

**'గోదావరి-బనకచర్ల'పై అభ్యంతరాలతో కేంద్రానికి, ఏపీ సీఎంకు లేఖలు రాయాలి**

**పోలవరం ముంపుపై ఐఐటీ అధ్యయనాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలి**

**నీటి పారుదల శాఖ సమీక్షలో ఆదేశాలు**



న్యూఢిల్లీ, జనవరి 15: తెలంగాణకు అంతరాష్ట్ర నదీ జలాల వివాద చట్టం1956లోని సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు చేపట్టాలంటూ కృష్ణా ట్రైబ్యునల్-2 ఎదుట బలమైన వాదనలు వినిపించాలని సీఎం రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు.

తరువాయి 2వ పేజీలో...

## నేడు ఈడీ ముందుకు..



**ఫార్ములా-ఈ కారు రేసు కేసులో మాజీ మంత్రి కేటీఆర్ విచారణ**

**జోక్యానికి సుప్రీం నిరాకరణతో పార్టీలో గుబులు**

**న్యాయవాదులతో వస్తానన్నట్లుగా కేటీఆర్ సమాచారం ఇవ్వలేదన్న ఈడీ**

హైదరాబాద్, జనవరి 15 (ప్రజాకలం ప్రతినిధి): ఫార్ములా-ఈ కారు రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు విచారణకు హాజరు కానున్నారు. ఇదే కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి, నాటి పురపాలక శాఖ ప్రత్యేక కార్యదర్శి అర్వింద్‌కుమార్, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ అధికారులు ఇప్పటికే ప్రశ్నించారు. అయితే ఏ1గా ఉన్న కేటీఆర్‌ను ఈడీ ఏం అడగనుంది? విచారణ నేపథ్యంలో ఆయనను కేవలం ప్రశ్నించి ఇంటికి పంపుతారా? లేదంటే.. అరెస్టు చేస్తారా?

తరువాయి 2వ పేజీలో...

# బీఆర్ఎస్ నుంచి మేం నేర్చుకోవాల్సింది ఏమీ లేదు

మొదటి పేజీ తరువాయి...

స్వాతంత్ర్య పోరాటాన్ని ఎవరైనా వక్రీకరిస్తే వారిపై చట్టపరమైన విచారణ చేయాలని, ఆ క్రమంలోనే మోహన్ భగవత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీని తను డిమాండ్ చేసినట్లు తెలిపారు. ప్రధాని మోదీ భాగవత్‌తో ఉన్నారా లేక దేశ స్వాతంత్ర్య సమరయోధుల వెంట ఉండి భాగవత్‌పై చర్యలు తీసుకుంటారా.. అనేది స్పష్టం చేయాలని రేవంత్ డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు కాంగ్రెసపై తప్పుడు ఆరోపణలు చేస్తూ భాగవత్ వ్యాఖ్యలను తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ వాళ్లు తప్పుడు ఆరోపణలు చేయడంలో ఉద్ధండులని, అందుకే ఆ పార్టీని తాము భారతీయ ఝూటా పార్టీ అంటున్నామని రేవంత్ ఎద్దేవా చేశారు.

**140 ఏళ్ల తర్వాత సొంత కార్యాలయం.. నిస్వార్థ సేవకు నిదర్శనం**

భారత్‌ను బలమైన, శక్తివంతమైన దేశంగా మార్చేందుకు కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయం వేదికగా ప్రణాళికలు రూపుదిద్దుకుంటాయని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యాలయం దేశ ప్రయోజనాలకు వేదిక కాబోతుందన్నారు. దేశంలోని దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనార్టీలు, బలహీనవర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం 140 ఏళ్లుగా కృషి చేస్తోన్న కాంగ్రెస్.. ఇన్నేళ్లకు సొంత కార్యాలయాన్ని నిర్మించుకుందన్నారు. అంటే కాంగ్రెస్ పార్టీ ఎంత నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసిందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. 40 ఏళ్ల కింద ఆవిర్భవించిన బీజేపీ, 140 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ ఆర్థిక స్థితి గతులను పరిశీలించినా ఇది అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం దేశ ప్రజలకు పండుగ రోజని రేవంత్ అభిప్రాయపడ్డారు. కొత్త భవనంలోకి కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం మారడాన్ని చరిత్రాత్మక ఘట్టంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభివర్ణించారు. కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన కూడా పాల్గొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం, రాహుల్ గాంధీ ప్రధాని అవడం ఖాయమన్నారు. కాగా, పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ చీఫ్ మహేషగౌడ్, ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల, ఏఐసీసీ కోఆర్డినేటర్ కొప్పుల రాజు, ఎంపీలు మల్లు రవి, సురేష్ షెట్కార్, రఘువీర్‌రెడ్డి, పార్టీ నేతలు గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డి, వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ ఆఫీసులపై దాడులు**

తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ వాళ్లు పోలీసులతో కలిసి కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు చేశారని రేవంత్ అన్నారు. తాము ఆలా చేయడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ నుంచి తాము నేర్చుకోవాల్సింది ఏమీ లేదన్నారు. ఎక్కడైనా, ఎవరిపైన అయినా దాడులు జరిగితే పోలీసులు చర్యలు చేపడతారని, శాంతి భద్రతల సమస్య తలెత్తితే పోలీసులు జోక్యం చేసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో చట్టం ప్రకారం పాలనను కొనసాగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని స్పష్టం చేశారు. ఎక్కడైనా తప్పు జరిగితే దానిని సరిదిద్దుకొంటున్నామని చెప్పారు.

**నేడు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ భేటీ**

న్యూఢిల్లీ : ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి గురువారం పలువురు కేంద్ర మంత్రులతో సమావేశం కానున్నారు. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌తోపాటు ఇతర మంత్రులతో భేటీ అయ్యే అవకాశం ఉంది.

## రాష్ట్ర మంత్రి, బీజేపీ ఎంపీ మధ్య పసుపు బోర్డు

# క్రెడిట్ వార్

మొదటి పేజీ తరువాయి...

ప్రస్తుతం రాష్ట్రంలో నిర్మాణమైన, నిర్మాణంలో ఉన్న ఏ జాతీయ రహదారిని తీసుకున్నా వాటి మంజూరులో, నిర్మాణంలో నా ప్రయత్నం, ప్రమేయముంది. బీజేపీ పార్టీ నుంచి కేంద్రమంత్రులుగా పనిచేస్తున్న నితిన్ గడ్కరీ, కిషన్‌రెడ్డిలను అడిగితే వారే చెబుతారు. నా రాజకీయ జీవితం, వ్యక్తిత్వం గూర్చి మీ పార్టీ సీనియర్లు సీహెచ్ విద్యాసాగర్‌రావు, బండారు దత్తాత్రేయ, కె.లక్ష్మణ్‌లను అడిగి తెలుసుకోండి. మీరు మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేసినపుడు ప్రజలకు రాసిచ్చిన బాండ్ పేపరు గూర్చి నేనెక్కడా ప్రస్తావించలేదు. జాతీయ పసుపు బోర్డు సాధనకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిగా నేను కేంద్రంపై ఒత్తిడి తెస్తూ వచ్చాను. పసుపు బోర్డు ప్రకటించిన తర్వాత ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపాను. దీంట్లో మీకున్న అభ్యంతరమేంటి? బోర్డు ప్రకటన, ఏర్పాటులో మీరు సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించలేదు. అయినా రైతుల ప్రయోజనాల దృష్ట్యా సంయమనం పాటించాం. అర్వింద్ తన స్థాయిని దిగజార్చుకొని మాట్లాడుతున్నారు.. ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా..' అని తుమ్మల పేర్కొన్నారు.

**తుమ్మల వయసుకు తగ్గట్లు ప్రవర్తించాలి: అర్వింద్**

తుమ్మలకు వయసు మీద పడిన చిలిపి చేష్టలు పోలేదని అంతకుముందు ఎంపీ అర్వింద్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పసుపు బోర్డును కేంద్ర మంత్రి ప్రారంభించిన అనంతరం ఎంపీ మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం ప్రభుత్వం లేఖలు రాయటం వల్లే పసుపు బోర్డు వచ్చిందని తుమ్మల ప్రకటన చేయటాన్ని విలేకరులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. అర్వింద్ బదులిస్తూ.. ఎడ్లబండి వెళ్తున్నప్పుడు తుమ్మల అనే ఈగ వాలి తానే చక్రాలను తిప్పుతున్నట్లు భావిస్తుందని ఎద్దేవా చేశారు. వయసు మీదపడ్డ తుమ్మల పార్టీలు మారుతూనే ఉన్నారని.. ఆయన వయసుకు తగ్గట్లు ప్రవర్తించాలన్నారు. 'తుమ్మల కంటే ముందు మహబూబ్‌నగర్‌కు చెందిన నిరంజన్‌రెడ్డి వ్యవసాయ మంత్రిగా ఉండేటోడు. వీళ్లకు సొంత భూములున్నాయి. వీళ్లు మినీ కేసీఆర్‌లు.. సిల్లీ కామెంట్స్.. సిల్లీ ఫెలోస్..' అని మండిపడ్డారు.

## కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట గట్టిగా

# వాదనలు వినిపించాలి

మొదటి పేజీ తరువాయి...

విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాల్సి ఉంటుందని.. ఆ చట్టం ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగానే రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు చేపట్టాలని సూచించిందని.. ట్రైబ్యునల్ తదుపరి విధివిధానాలపై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా స్టే ఇవ్వలేదని గుర్తు చేశారు. ఏపీ సర్కారు ఎలాంటి అనుమతులూ లేకుండా 'గోదావరి–బనకచర్ల' అనుసంధాన ప్రాజెక్టు చేప్టటడంపై అభ్యంతరాలు తెలుపుతూ.. కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు, ఏపీ సీఎం చంద్రబాబుకు, గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు (జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ) లేఖలు రాయాలని ఆదేశించారు. విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రమైనా ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలని సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విషయంపై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలని ఆదేశించారు. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం సూచించారు. ఇక.. గురువారం నుంచి రెండు రోజులపాటు కృష్ణా ట్రైబ్యునల్‌లో నీటి పంపకాలపై వాదనలు జరుగనున్న నేపథ్యంలో తెలంగాణ తరపున బలమైన వాదనలు వినిపించాలని అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయవాదులు వైద్యనాథన్, గోపాల్ శంకర్ నారాయణన్‌కు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ సూచించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 512 టీఎంసీల వాటా ప్రతిపాదనకు గత బీఆర్ఎస్ సర్కారు సూచన ప్రాయంగా ఒప్పుకుందని ఆయన మీడియాతో అన్నారు. నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగవద్దని.. రాష్ట్రంలో నీటి లభ్యత, సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉన్నందున మెజారిటీ టీఎంసీలు రాష్ట్రానికి కేటాయించాలని మంత్రి డిమాండ్ చేశారు. కాగా.. ఈ సమీక్షలో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా పాల్గొన్నారు.

# హైకోర్టు తాత్కాలిక సీజేగా జస్టిస్ సుజాయ్ పాల్

మొదటి పేజీ తరువాయి...

తిరుమలదేవి విజిలెన్స్ రిజిస్ట్రార్‌గా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. బీఆర్ మధుసూదన్‌రావు ప్రస్తుతం హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్నారు. రిజిస్ట్రార్ ఎంక్వైరీసగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. హైకోర్టులో 42 మంది న్యాయమూర్తులకుగాను ప్రస్తుతం 26మంది ఉన్నారు. నియామకాలు జరిగితే ఆ సంఖ్య 30 అవుతుంది.

**విద్యాభ్యాసం హైదరాబాద్‌లోనే..**

రేణుక యార ప్రస్తుతం సిటీ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 1973 జూన్ 14న ఐలయ్య, నాగమణి దంపతులకు హైదరాబాద్‌లో జన్మించారు. విద్యాభ్యాసమంతా హైదరాబాద్‌లోనే పూర్తిచేశారు. 1998లో న్యాయవిద్య పూర్తి చేసి, బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు అయ్యారు. కొన్నాళ్లు ప్రాక్టీస్ చేశాక 2012లో జిల్లా జడ్జిగా ఎంపికయ్యారు. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శితో పాటు వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాల్లో ఆమె పనిచేశారు.

**విశ్వవిద్యాలయంలో న్యాయవిద్య**

మధుసూదన్‌రావు బొబ్బిలి రామయ్య ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రార్‌గా ఉన్నారు. 1969 మే 25న అనసూయ, ఎల్లయ్య దంపతులకు ఖాజీపేటలో జన్మించారు. కాకతీయ వర్సిటీలో న్యాయవిద్య పూర్తి చేశారు. 1998లో న్యాయవాదిగా నమోదై, 2012లో జిల్లా జడ్జి అయ్యారు. నెల్లూరు, చిత్తూరు, మేడ్చల్ మల్కాజిగిరి సహా సీబీఐ కోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. రాష్ట్ర వ్యాట్ అప్పిలేట్ ట్రిబ్యునల్, మేడ్చల్ మల్కాజిగిరి ప్రిన్సిపల్ జడ్జి, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శిగా పని చేశారు.

**సెయింట్ ఆన్స్‌లో చదివి..**

ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, రిజిస్ట్రార్ విజిలెన్స్‌గా ఉన్న తిరుమలాదేవి 1964 జూన్ 2న సంగారెడ్డిలో జన్మించారు. లా పూర్తిచేశాక హైకోర్టు, సిటీ కోర్టులలో కొన్నాళ్లు న్యాయవాదిగా పనిచేశారు. 2012లో జిల్లా జడ్జిగా ఎంపికై తొలుత నిజామాబాద్‌లోని ఎస్సీ, ఎస్టీ కోర్టు స్పెషల్ జడ్జిగా విధులు నిర్వహించారు. ఖమ్మం జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జడ్జి సహా వరంగల్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్ జడ్జిగా కీలక కేసుల విచారణ చేపట్టారు. హైకోర్టు రిజిస్ట్రార్‌గా, తెలంగాణ స్టేట్ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

**జిల్లా జడ్జి నుంచి..**

ప్రస్తుతం సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా ఉన్న నర్సింగ్‌రావు నందికొండ.. పెంటయ్య, మణెమ్మ దంపతులకు 1969 మే 3న జన్మించారు. 1995లో న్యాయవిద్య పూర్తి చేశారు. 2012లో జిల్లా జడ్జిగా ఎంపికై విశాఖపట్నం అదనపు జడ్జిగా చేశారు. న్యాయ శాఖ కార్యదర్శిగా, హైకోర్టు రిజిస్ట్రార్‌గా, గుంటూరు, వరంగల్, రంగారెడ్డి కోర్టులు, జ్యుడీషియల్ అకాడమీలలోనూ పనిచేశారు.

# నేడు ఈడీ ముందుకు..

**ఫార్ములా-ఈ కారు రేసు కేసులో మాజీ మంత్రి కేటీఆర్ విచారణ**
**జోక్యానికి సుప్రీం నిరాకరణతో పార్టీలో గుబులు**
**న్యాయవాదులతో వస్తానన్నట్లుగా కేటీఆర్ సమాచారం ఇవ్వలేదన్న ఈడీ**



మొదటి పేజీ తరువాయి...

అన్నదానిపై బీఆర్ఎస్ శ్రేణుల్లో టెన్షన్ నెలకొంది. ఈ కేసులో కేటీఆర్ 9న ఏసీబీ విచారణకు హాజరైన విషయం తెలిసిందే. అయితే ఏసీబీ అధికారుల ప్రశ్నలకు సమాధానాలిచ్చి.. సాయంత్రానికి కేటీఆర్ తిరిగి రావడంతో గులాబీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. కానీ, ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలంటూ కేటీఆర్ హైకోర్టులో వేసిన పిటిషన్‌ను తిరస్కరించడం, దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. జోక్యానికి ధర్మాసనం నిరాకరించడంతో ఎదురుదెబ్బ తగిలినట్లయింది. సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను కూడా కేటీఆర్ తరఫు న్యాయవాదులు వెనక్కి తీసుకోవడంతో.. అసలు ఏం జరగబోతోందన్న ఉత్కంఠ పార్టీ వర్గాల్లో నెలకొంది. పైగా, ఏసీబీ మరోసారి కేటీఆర్‌ను ప్రశ్నించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుండడంతో.. ఈడీ, ఏసీబీ ఎటువంటి చర్యలు తీసుకుంటాయన్న ఆందోళన నెలకొంది. ఈడీ విచారణ తర్వాత అరెస్టు చేస్తారా? ఫార్ములా–ఈ కేసు నుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బయట పడతారా? లేదా? అన్న చర్చ గులాబీ శ్రేణుల్లో జరుగుతోంది. హెచ్ఎండీఏ నిధులను కేటీఆర్ సొంతానికేమీ వాడుకోలేదని, ఫార్ములా–ఈ వ్యవహారంలో అవినీతే జరగలేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ఈ కేసు నుంచి ఆయన బయటపడతారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. విచారణకు న్యాయవాదితో వస్తానంటూ కేటీఆర్ నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని ఈడీ వర్గాలు తెలిపాయి.

**డిస్మిస్ చేయలేదు: బీఆర్ఎస్ లీగల్ సెల్**

కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఆర్‌పై సుప్రీంకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేయలేదని బీఆర్ఎస్ లీగల్ సెల్ ఇన్‌చార్జి సోమ భరత్‌కుమార్ తెలిపారు. న్యాయనిపుణుల సూచన మేరకు పిటిషన్‌ను కేటీఆర్ తరఫు న్యాయవాది వెనక్కి తీసుకున్నారని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపై దుష్ప్రచారం తగదన్నారు. హైదరాబాద్ ప్రతిష్ఠను పెంచేందుకే కేటీఆర్ ఫార్ములా–ఈ రేసు నిర్వహించారని, కానీ.. ఆయనపై రాజకీయ కక్షతో బూటకపు కేసు పెట్టారని ఆరోపించారు. తమకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని, అందుకే విచారణను కేటీఆర్ ఎప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు.

**కేసుపై ఈడీకి ఇప్పటికే అవగాహన!**

ఫార్ములా–ఈ కారు రేసుకు సంబంధించి ఏసీబీ అధికారులు గతనెలలో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత.. ఆ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేశారు. కేటీఆర్ తదితరులపై ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ)తోపాటు ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా) కింద ఈడీ అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. హెచ్ఎండీఏ జనరల్ ఖాతా నుంచి విదేశీ కంపెనీ అయిన ఫార్ములా–ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈవో)కు రెండు విడతలుగా దాదాపు రూ.46 కోట్లను విదేశీ కరెన్సీ రూపంలో చెల్లించడంపై ఈ దర్యాప్తు జరుగుతోంది. ఈ చెల్లింపులకు సంబంధించిన ఇన్వాయిసలు ఎఫ్ఈవో నుంచి అందిన తర్వాత అర్వింద్‌కుమార్, కేటీఆర్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు తాను ప్రొసీడింగ్ ఆర్డర్ ఇచ్చానని బీఎల్ఎన్ రెడ్డి ఇప్పటికే ఈడీ విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే ఏదైనా విదేశీ కంపెనీకి విదేశీ కరెన్సీలో డబ్బు పంపించాలన్నప్పుడు రిజర్వ్ బ్యాంకు నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది. కానీ, ఇలాంటి అనుమతులేవీ పొందకుండా, క్యాబినెట్ నుంచి, ఆర్థికశాఖ నుంచి అనుమతులు లేకుండా నిధుల బదిలీ జరిగిందనే విషయంలో ఎవరెవరి పాత్ర ఎంత అనే కోణంలో ఈడీ అధికారులు ఇప్పటికే ఒక అవగాహనకు వచ్చినట్లు సమాచారం.


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు:
+91 95535 39999

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



## గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

గురువారం, జనవరి 16, 2025




## ఘనంగా సంక్రాంతి సంబరాలు

### యువతి, యువకులకు క్రీడలు నిర్వహించిన విడిసి సభ్యులు

### పిల్లలను క్రీడల పట్ల ప్రోత్సహించాలి : జైడి విజయ్ రెడ్డి




ఇబ్రహీంపట్నం జనవరి 15 (ప్రజా కలం ప్రతినిధి )

సంక్రాంతి సంబరాలు అనగానే ముందుగా మనకు ఇంటి ముందు రంగురంగుల ముగ్గులతో పచ్చడి తోరణాలతో ఎంతో అందంగా ముస్తాబయి దర్శనం ఇస్తాయి అనేక రకాలు పిండి వంటలతో కుటుంబ సభ్యులంతా ఆనందంగా సంబరాలు జరుపుకుంటారు. అయితే సంక్రాంతి సంబరాల భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ గ్రామ విడిసి ఆధ్వర్యంలో యువతి యువకులను ప్రోత్సహిస్తూ ముగ్గుల పోటీలు, క్రికెట్ పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం జైడి విజయ్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సెలవు రాగానే యువకులు పక్కదారి పట్టకుండా మద్యానికి బానిస కాకుండా మా వంతు కృషిగా క్రీడల పట్ల అవగాహన కల్పిస్తూ పోటీ తత్వం నేర్పిస్తూ జీవితంలో గెలుపు ఓటములు సహజమే అని తెలియజేయడానికి ఈ క్రీడా పోటీలు నిర్వహించాం ఇలాంటి క్రీడలు మరెన్నో గ్రామ యువకులకు నిర్వహిస్తామని దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా అవసరమని విజయ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విడిసి అధ్యక్షులు జైడి విజయ్ రెడ్డి, అరుణ్ రెడ్డి, రేండ్ల మహేందర్, కాసా దశరథ్, మరియు ఎలేటి రాజారెడ్డి, శీను, తేజేందర్, భూమేష్, అఖిల్, రాజు, మహేష్, దేవేందర్, వినోద్, గ్రామ యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.


## ఏసీపీ వలలో సబ్ రిజిస్టర్

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 15 (ప్రజా కలం) సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు బుధవారం దాడులు నిర్వహించి సబ్ రిజిస్ట్రార్ ఆసిఫోద్దిన్



ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు ఏసీబీ డీఎస్పీ వీవీ రమణమూర్తి తెలిపారు. మెట్ పల్లి పట్టణంలో సాయిరాం కాలనీ లోని 266 గజాల స్థలం ను మార్టిగేజ్ చేయడానికి సబ్ రిజిస్ట్రార్ పదివేలు డిమాండ్ చేయగా మొదటి విడతలో రూ. 5 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుపడ్డారు. బాధితుడు ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సుంకే విష్ణు గా తెలిసింది. మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ అసిఫోద్దీన్, ఔట్ సోర్సింగ్ అటెండర్ బాణోతు రవి కుమార్, డాక్యుమెంట్ రైటర్ అసిస్టెంట్ ఆర్మూర్ రవిని అదుపులోకి తీసుకున్నామని ఏసీబీ అధికారులు తెలిపారు.

## క్యాలెండర్ ని ఆవిష్కరించిన మెట్ పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 15 (ప్రజా కలం)ఒక దినపత్రిక క్యాలెండర్ ని బుధవారం మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ పాత్రికేయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలో వచ్చే వార్తలు,కథనాలు ప్రజలకు తెలియని విషయాన్ని తెలియజేసి ప్రజలకు ఎంతో ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.ఇకముందు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ ముందుకు పోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బండారి సదశివకుమార్,మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్ జంగం విజయ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆగ సురేష్,ఉపాధ్యక్షుడు అజీమ్,సాజిద్, పొట్ట లక్ష్మి నర్సయ్య,నిరటి సురేష్, ఇంద్రాల సతీష్, లు పాల్గొన్నారు.

## మెటపల్లిలో మాయావతి జన్మదిన వేడుకలు

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 15 (ప్రజా కలం) బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు మాయావతి 69 జన్మదిన సందర్భంగా బుధవారం మెట్ పల్లి పట్టణంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీఎస్పీ నాయకులు బత్తుల లక్ష్మణ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, తారి స్వామీ, సాంబయ్య, జాను, గౌతం, రాజు, కనకయ్య, మాధవ్, రాజు, సలీం పాల్గొన్నారు.



## మల్లూరు నృసింహుని వరపూజ మహోత్సవం

మంగపేట జనవరి 15(ప్రజా కలం ప్రతినిధి)

మంగపేట మండలం మల్లూరు లో శ్రీ హేమచల శ్రీ లక్ష్మినృసింహస్వామి చెంచులక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల వరపూజ మహోత్సవం మల్లూరులో రామాలయ ప్రాంగణం విశ్రాంతి మండపం వద్దా అంగరంగ వైభవంగా నిర్వహించారు దేవాదాయ ధర్మదాయ శాఖ ఆలయ ఈఓ ఆధ్వర్యంలో భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ ఉపా ప్రధాన అర్చక బృందం అమరావది మురళి కృష్ణమాచార్యులు ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవచార్యులు మక్కామల రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో మకర సంక్రమణ ఉత్తరాయణ కాలం మంగళవారం రాత్రి 7 గంటల నుండి 8.30 గంటల మధ్యలో హేమాచల శ్రీ లక్ష్మినృసింహ స్వామి మహా వరపూజ మహోత్సవం నిర్వహించారు సంక్రాంతి పర్వదినానా నిర్వహించే స్వామివారి వరపూజ కార్యక్రమానికి మండలంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరుకాగ తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు సూర్య ముఖ్య అతిగా హాజరై శ్రీ లక్ష్మి నృసింహస్వామి చెంచులక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు మల్లూరు గ్రామంలో జరిగిన వరపూజ మహోత్సవంలో భక్తుల తాకిడికి గ్రామమంతా సందడితో మినీ జాతరల తలపించి హరినామా స్మరణతో మల్లూరు గ్రామం మర్మోగింది స్వామివారి వరపూజ



మహోత్సవంలో ఎలాంటి అవంచనియా సంఘటనలు అల్లర్లు గొడవలు జరుగకుండా స్థానిక ఎస్ఐ టీవీఅర్ సూరి ఇద్దరు ట్రైనింగ్ ఎస్ఐ లతో సహా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈఓ శ్రవణం సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ మండల ఆధ్యక్షులు మైల జయరాంరెడ్డి చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు అయ్యోరి యాణయ్య పగిడిపెల్లి వెంకటేశ్వర్లు మురుకుట్ల నరేందర్ ఎర్రంగాని సురేష్ ముత్తినేని ఆదినారాయణ బొల్లికొండ యాదగిరి జంగం భానుచందర్ అర్చకులు పవన్ కుమారాచార్యులు రాజీవ్ శర్మ ఈశ్వర్ చంద్ శర్మ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అపార్ కార్డ్ పై ప్రతి విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలి

### - టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు



పెద్దపల్లి,జనవరి 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలలో ఎయిడెడ్ స్కూల్స్ లలో,కళాశాలలో అపార్ కార్డు గురించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కల్పించాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు అన్నారు.పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ అపార్ అంటే ఆటో మేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ అని తెలిపారు.దీనిని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు.అందరికి ఆధార్ కార్డు ఉండి దానిలో 12అంకెల నంబర్ ఉంటుందని,ఆ నంబర్ కొడితే అందరి బయోడేటా తెలుస్తాయని అన్నారు. అలాగే పాన్ కార్డుతో ఆర్థిక లావాదేవీలు తెలుస్తాయని,ఆధార్ కార్డు దేశ పౌరునిగా ఏ విధంగా గుర్తింపునిస్తుందో అలాగే విద్యార్థులకు కూడ కేజీ టు పీజీ వరకు ప్రైవేటు, ప్రభుత్వ కాలేజీ యూనివర్సిటీలలో జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో వారికి ఒక ఐడి కార్డు ఎలా జారీ చేస్తారో ఆ ఐడి కార్డు పేరే అపార్ అంటారని వివరించారు.దీని వల్ల విద్యార్థులకు చాలా వరకు ప్రయోజనాలు ఉన్నాయన్నారు.ఆన్లైన్లో ఏదైనా దరఖాస్తు చేయాలంటే అన్ని సర్టిఫికెట్స్ తో వెళ్లాలని,ఏదైనా జాబ్ కి వెళ్లాలంటే అన్ని సర్టిఫికెట్స్ తో ఉన్న ఒక ఫైల్ తో వెళ్లాలి,ఏదైనా సర్టిఫికెట్ ఎక్కడైనా పోతుందేమోనని భయంతో జాగ్రత్తగా వెళ్తామని భౌతికంగా మన వద్ద ఉండవలసినది ఇలాంటి సందర్భాల్లో మన సర్టిఫికెట్స్ పోగొట్టుకున్న వాటిని ఈ అపార్ట్ కార్డు ద్వారా పొందవచ్చునని తెలిపారు. భౌతికంగా ఎలాంటి సర్టిఫికెట్స్ వెంట తీసుకు వెళ్లకుండా అపార్ కార్డు నెంబర్ ఇస్తే ఉద్యోగాలకు,పాఠశాల, కళాశాల,యూనివర్సిటీల లో మార్చుకొనుటకు సులువుగా ఉంటుందన్నారు.భవిష్యత్తులో విద్యార్థులకు ఈ అపార్ కార్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.పుట్టిన తేదీ సర్టిఫికెట్స్ లో,స్టడీ సర్టిఫికెట్స్ లో తల్లిదండ్రుల పేర్లలో తప్పులు దొర్లినప్పుడు వాటిని సరి చేసుకోవడానికి ఈ ఆపార్ కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు,విద్యార్థులు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ తో, కరస్పాండెన్స్ తో సహకరించాల్సిన అవసరం ఉందన్నారు.పోయిన సర్టిఫికెట్లను తిరిగి పొందటానికి ఈ అపార్ కార్డు ఎంతో ఉపయోగ ఉంటుందని అన్నారు.అపార్ ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక ఐడిగా జీవితాంతం ఉపయోగపడు తుందన్నారు.జాతీయ విద్యా విధానం 2020 లో కేంద్ర విద్యా విధానపరిషత్ అన్ని రాష్ట్రాలలోనూ ఈ అపార్ కార్డును పాస్ చేయించిందని అన్నారు.ఆధార్, బర్త్,స్కూల్ సర్టిఫికెట్స్ లో తప్పులు లేకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని దార మధు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిజిపిఏ జిల్లా నాయకులు సుంచు మల్లేశం,కాల్వ కుమార్,పేరెంట్ వడ్కాపురం రవి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రజా పాలన లక్ష్యం

### అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులు - గర్రెపల్లి మండలం ఏర్పాటుకు కృషి

### ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బీఆర్ఎస్ కుటిల యత్నాలు - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్,జనవరి15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ప్రజా సంక్షేమమే ప్రజా పాలన లక్ష్య మని,అర్హులైన అందరికీ త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం కొత్త తెల్ల రేషన్ కార్డులు జారీ చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించే తలపెట్టిన సిసి రోడ్డు ప్రనులను బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని అన్నారు.ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ఎంతమంది అర్హులు ఉంటే అన్ని కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులను అందిస్తామన్నారు.గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పేదలు,మధ్యతరగతి కుటుంబాలకు ఒక్క తెల్ల రేషన్ కార్డు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు.ఈనెల 26 నుండి రైతు కూలీలకు నెలకు రూ.1 వేయి చొప్పున సంవత్సరానికి 12 వేలు అందించడం జరుగుతుందన్నారు.అలాగే రైతు భరోసా ఎకరానికి రూ.12 వేలకు పెంచడం జరిగింది అన్నారు.త్వరలోనే గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు.అర్హులైన అందరికీ దశలవారీగా ఇండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.తాను ఎన్నికల్లో హామీ ఇవ్వనప్పటికీ గర్రెపల్లి గ్రామం కేంద్రంగా కొత్త మండలాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.ఒకవైపు అభివృద్ధి,మరోవైపు సంక్షేమ పథకాలతో నిత్యం ప్రజల కోసం కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం కృషి



చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఎమ్మెల్యే మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తోందని అన్నారు.హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహారమే దీనికి అద్దం పడుతుందని చెప్పారు.ప్రభుత్వం పై నిత్యం ఏదో ఒక అంశంను తీసుకొని బురద జల్లుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ముందు పెట్టి బీఆర్ఎస్ అగ్ర నాయకులు పలు కార్యక్రమాల్లో కావాలని రాద్ధాంతం సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.కరీంనగర్ లో ఇటీవల జరిగిన సంఘటనలో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరును చూసి ప్రజలు ఆయన పట్ల,బీఆర్ఎస్ పట్ల అసహ్యం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.కౌశిక్ రెడ్డి చెబుతున్నట్టు అసలు ప్రజా సమస్యలు ఆయన ప్రస్తావించలేదని,కేవలం రాజకీయ అంశాలు,వ్యక్తిగత దూషణలు చేశారని ఇందుకు తానే ప్రత్యక్ష సాక్షి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బండారి రమేష్,నామని రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,గ్రామ పెద్దలు,మాజీ వార్డ్ మెంబర్ లు,ముదిరాజ్ సంఘాల నాయకులు,ఎంపీడీవో,పంచాయతీ రాజ్ ఏఈ,పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలతో....

రుద్రంగి, జనవరి 15,(ప్రజాకలం ప్రతినిధి)

చూద్దామన్నా కనబడని చుక్కల ముగ్గులు....
చూడముచ్చటైన రంగుల రంగవల్లులు...
అంతర్జాలంలో అందమైన వాటికై అతివల వెతుకులు..
ఆ తరువాత అంతకుమించి ఆరుబయట వాటి అచ్చులు...
ఉదయం ఐదు నుండే ఆడవాళ్లు అవుతారు ఆర్టిస్టులు...
ఊహించిన విదంగా రావడానికి పడతారెన్నో ట్విస్టులు...
అంతా అయ్యాక పెడతారు షోషల్ మీడియా లో పోస్టులు....
నిమిషానికి ఒకసారి చూస్తారు లైక్ ల లిస్టులు...
అందుకనే...
అందరు కూడా అంగీకరిస్తారు మీ కష్టానికి
కట్టలేవరు కాస్ట్ అని...
అంతేకాక చెపుతారు మీరంటే ఇష్టం ఆని...
పండగంటేనే....
భోగి మంటలు ఇవ్వాలి అందరికి పసిడి పంటలు...
భోగి పండ్లు దీవించాలి చిన్నారుల్ని ఆనందంగా ఉండాలని నిండునూరేండ్లు...
పండుగ కు పిండివంటలు పలు రకాలు..
సంక్రాంతి కి ప్రత్యేకం అందులో సకినాలు....
కానీ....
కాలానికే గాయం అయినట్టుగా....
కాగితపు గాలిపటాలు కనుమరుగై...
పాశ్చాత్యపు పతంగులు ఎగిరాయ్...
గంగిరెద్దుల విన్యాసాలు గతానికి పరిమితమయ్యాయి...
హరిదాసుల హరిస్మరణలు హరించిపోయి...
గత స్మృతులు గా మారాయి...
అయినా...
అటు ఆంధ్రా లో నాటు కోడి వైరాలు...
ఇటు తెలంగాణ లో అదే కోడి బిర్యానీలు...
ఏదేమైనా...
తెలుగు వారికి సంక్రాంతి తెచ్చెను సంబరాలు.....



రచన
హరినాథ్ రాజు చెన్నమాధవుని, ప్రిన్సిపాల్,
కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రుద్రంగి

## ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు



రుద్రంగి, జనవరి 15, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు దయ్యాల ఉదయ్ ఆద్వర్యంలో బుధవారం బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భముగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసుకున్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చెసారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఈసి మెంబర్ కట్కూరి శంకర్ ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ.. మాయవతి పరిపాలనలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వేగంగా అభివృద్ది చేసిందిందని, నోయిడా దేశంలో మొట్టమొదటిసారిగా ఫార్ములా ఈ రేస్ ను నిర్వహించి సంచలనం సృష్టించిందని, అగ్రకుల పేదలకు కూడా పది శాతం రిజర్వేషన్ కల్పించి అందరికీ సమన్యాయం చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి కాదాసు మహేందర్,బీఎస్పీ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లింగాల రవి, ప్రధాన కార్యదర్శి ఏనుగందుల సతీష్, నాయకులు పోసు తిరుపతి, కట్కూరి రమేష్, దర్శనం గంగాధర్, సుంచు అనిల్, కాదాసు అరుణ్, కాదాసు సంతోష్, పడాల రవి, గసికంటి సురేష్, కట్కూరి రమేష్, దర్శనం జగదీష్, లింగంపెల్లి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## పడకల్ గ్రామం లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ఎండపల్లి, జనవరి 15 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు వెయ్యి గొంతుల లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కొరకు ఎండపల్లి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ప్రధాన కార్యదర్శి వడ్కాపురం అశోక్ ఆధ్వర్యంలో పడకల్ గ్రామ కమిటీ వేయడం జరిగింది పడకల్ గ్రామ శాఖ అధ్యక్షులు వడ్కాపురం రవి ఉపాధ్యక్షులుగా వడ్కాపురం మల్లేశం ప్రధాన కార్యదర్శి వడ్కా పురం కొమురయ్య అధికార ప్రతినిధి వడ్కాపురం పోచ మల్లయ్య ప్రచార కార్యదర్శి బచ్చల మల్లయ్య కోశాధికారి వడ్కాపురం అజయ్ కార్యవర్గ సభ్యులుగా రవి రాజయ్య నర్సయ్య శ్రీనివాస్ లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి తెలిపారు.



## మంచుకొండల్లో పొంచి ఉన్న ముప్పు

టిబెట్ భూభాగంతో ఉన్న టెక్టోనిక్ ప్లేట్లతో సంఘర్షిస్తున్నాయి. ఇప్పటికే, ఏడాదికి 2 మిల్లీ మీటర్ల చొప్పున భారత భూభాగం కూడా తగ్గుతున్నట్లు ఇటీవలి అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది, రాబోయే కాలంలో మరింత భయానక భూకంపాలకు కారణమవుతుందా..? హిమాలయాలకు భూకంపం టెన్షన్ పట్టుకుంది. చల్లని వాతావరణాన్ని పంచే హిమాలయాల భూగర్భంలో తీవ్రమైన యుద్ధమే జరుగుతుంది. ఖండాలను చీల్చే టెక్టోనిక్ ప్లేట్ల మధ్య ఘర్షణతో.. హిమాలయన్ రీజన్ భయంకరమైన భూకంపాలకు కారణం అవుతోంది. అసలు, ఆ ప్రాంతంలో ఏం జరుగుతోంది..? టెక్టోనిక్ ప్లేట్ల సంఘర్షణతో వచ్చిన టెన్షన్ ఏంటీ..? రీసెంట్‌గా వచ్చిన టిబెట్ భూకంపానికి మించిన డేంజర్ భవిష్యత్తును భయపెడుతోందా..?విశ్వంలోనే అత్యంత అందమైన గ్రహం భూమి అంటారు. భూమిపైన వాతావరణం ఎంత అందంగా ఉంటుందోనని సంబరపడతారు. అయితే, భూమి లోపల ఏం జరుగుతుందో అందరికీ తెలియకపోవచ్చు. ఈ అందం కింద ఎంత విధ్వంస్వం దాగుందో అర్థం కాదు. ఇక, భారతదేశానికి తలమానికైన అద్భుత హిమాలయ ప్రాంతం కింద కూడా ఘోరమైన సంఘర్షణ జరగుతోందని ఎప్పటి నుండో అధ్యయనాలు చెబుతున్నాయి. హిమాలయన్ రీజన్‌లో రెండు భూ ఫలకాల మధ్య భారీ వత్తిడి పెరుగుతోంది. ఇది, భారత్, టిబెట్ దేశాల్లో దేనినైనా చీల్చడానికి అవకాశం ఉంది.ఈ ఏరియాలో రాబోయే తీవ్రమైన భూకంపాలతో ఒక ప్రాంతం సర్వనాశనమయ్యే ప్రమాదమూ ఉందనేది నిపుణుల అభిప్రాయం. ఇదే ఇప్పుడు భారత్‌ను కూడా భయపెడుతోంది. కొన్నేళ్లుగా హిమాలయన్ ప్రాంతంలో టెక్టోనిక్ ప్లేట్ల మధ్య మార్పులు కనిపిస్తున్నాయి. చాప కింద నీరులా.. ఈ ప్రాంత భూభాగం కింద టెక్టోనిక్ ప్లేట్లు జారిపోతూ ఉన్నాయి. టిబెట్, నేపాల్ సరిహద్దుల్లో భారీ భూకంపం సంభవించింది. జనవరి 7న సంభవించిన ఈ భయానక భూకంపంలో 126 మంది ప్రాణాలు కోల్పోగా.. 188 మంది గాయపడ్డారు. 400 వందల కంటే ఎక్కువ మంది భవన శిథిలాల కింద చిక్కుకున్నారు. ఇప్పటికీ ఇక్కడ సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇది ఎంత తీవ్రంగా వచ్చిందంటే.. 24 గంటల్లో దాదాపు 20 సార్లు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 7.1గా నమోదైంది. జనవరి 8న సంభవించిన భూకంప తీవ్రంత 6.58గా నమోదయ్యింది.వరుసగా వచ్చిన ప్రకంపనల్లో 10 సార్లు 6 తీవ్రతతో భూకంపం ఏర్పడింది. భూకంపాలకు ప్రసిద్ధి చెందిన టిబెట్ ప్రాంతంలో గత సంవత్సరం 100 భూకంప సంఘటనలు జరగ్గా అవి కనీసం 3.0 తీవ్రతతో వచ్చినట్లు డేటా వెల్లడిస్తోంది. అయితే, 7 తీవ్రతకు మించిన చాలా తక్కువే అయినప్పటికీ.. 20వ శతాబ్ధం ప్రారంభం నుండి ఇప్పటి వరకూ 7 తీవ్రత దాటిన భూకంప సంఘటనలు 9 సార్లు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక, ఇప్పుడొచ్చిన భూకంప తీవ్రతకు వెయ్యి కంటే ఎక్కువ ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ ప్రాంతంలో భారీ జనసాంద్రత ఉండటం వల్ల వందల మంది నిరాశ్రయులుగా మారాల్సి వచ్చింది.ఈ భూకంప ప్రభావం ఒక్క టిబెట్‌ను మాత్రమే కాకుండా నేపాల్, భారత్‌లలో కూడా కనిపించింది. టిబెట్‌లోని డింగ్రీ కౌంటీ చుట్టుపక్కల ప్రాంతాల్లో భూకంప తీవ్రత అధికంగా ఉంది. ఈ భూకంపం ధాటికి భవనాలు నేలమట్టం అయ్యాయి. టిబెట్ సరిహద్దుని ఆనుకుని ఉన్న నేపాల్‌లోని 7 జిల్లాల్లో భూకంపం ప్రభావం కనిపించింది. నేపాల్-టిబెట్ సరిహద్దుకు 93 కిలోమీటర్ల దూరంలోని లబుచె ప్రాంతంలో ఉదయం 6.30 గంటలకు ఈ భూకంపం సంభవించింది. టిబెట్‌లోని షిజాంగ్‌లో 10 కి.మీ లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మొత్తం ఆరుసార్లు భూకంపం వచ్చినట్టు చెప్పారు., టిబెట్‌లో విధ్వంసం సృష్టించిన ఈ భూకంప కేంద్రం.. నేపాల్-భూటాన్ సరిహద్దు వైపు ఉన్న ఎవరెస్టు శిఖరానికి కేవలం 80 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. భూకంపానికి కారణమైన కేంద్ర భాగం.. భూ ఉపరితలం నుంచి 10 కి. మీ. లోతులో ఉన్నట్లు భూకంప పరిశీలకులు వెల్లడించారు. ఈ ప్రాంతాన్ని లాసా రీజియన్ అని పిలుస్తున్నారు. ఇది హిమాలయన్ ప్రాంతంలో భౌగోళికంగా అత్యంత కీలకమైన ప్రదేశంగా ఉంది. ఈ ప్రాంతానికి ఉత్తరం వైపు.. బ్యాంగాంగ్-నుజి యాంగ్ జోన్ ఉండగా.. దక్షిణం వైపు ఇండస్- యార్లింగ్ జాంగ్బో సరిహద్దులు ఉంటాయి.ఇక్కడ భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా దాని ప్రభావం ఈ ప్రాంతంపై పడుతుంది. అందుకే తరచూ ఇక్కడ భూకంపాలు ఏర్పడుతుంటాయి. గత రికార్డులు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసాయి. ఇండియన్, యురేషియన్ టెక్టోనిక్ ప్లేట్ల మధ్య నిత్యం జరుగుతున్న ఘర్షణలు ఈ భూకంపాలకు కారణం అవుతున్నాయి. అయితే, భవిష్యత్‌లో మరింత ప్రమాదకరమైన భూకంపాలు వచ్చే అవకాశమున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు.పురాతన ఖండం గోండ్వానాలో ఒక భాగంగా ఉన్న భారత భూభాగం.. 10 కోట్ల సంవత్సరాల క్రితం ఇతర శకలాల నుంచి భారత టెక్టోనిక్ ప్లేట్‌గా విడిపోయింది. ఇది ఉత్తరం వైపు కదులుతూ వచ్చింది. ప్రస్తుతం, భారత ఉపఖండం, దక్షిణ చైనా, పశ్చిమ ఇండోనేషియాలో కొంత భాగం వరకు ఈ ప్లేట్ విస్తరించి ఉంది. ఇది 5 కోట్ల సంవత్సరాల నుంచి యురేషియన్ ప్లేట్‌ను ఢీ కొడుతూ ఉంది. దాని ప్రభావంతోనే హిమాలయ శ్రేణులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం, ఈ టెక్టోనిక్ ప్లేట్.. యురేషియన్ ప్లేట్ వైపు ఏటా 5 సెంటీమీటర్ల మేర కదులుతూ.. దాన్ని ఢీకొంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.గతంలో కూడా హిమాలయాల మధ్య భాగాలైన నేపాల్‌లోని ఖాట్మండు, భారతదేశంలోని డెహ్రా డూన్ మధ్య గతంలో పెద్ద భూకంపం సంభవించిందనీ.. భవిష్యత్తులో అలాంటి మరో భూకంపం వస్తుందని శాస్త్రవేత్తలు అనుమానిస్తున్నారు. అందులోనూ, భారతీయ టెక్టోనిక్ ప్లేట్ హిమాలయాల క్రింద సంవత్సరానికి 1.8 సెంటీమీటర్ల మేర ఒక పెద్ద లోపంతో కదులుతున్నట్లు తెలుస్తోంది. ఇది ఆసియా వైపు భారతదేశ మొత్తం ప్లేట్ కదలికలో మూడింట ఒక వంతు. అంటే, సంవత్సరానికి 5.4 సెంటీమీటర్లు. ఇక, మిగిలిన ప్లేట్ కదలిక రేటు టిబెట్, మధ్య ఆసియాలోని ఇతర ప్రాంతాల్లో ఉంది. అయితే, ఈ టెక్టోనిక్ ప్లేట్ల కదలిక ప్రభావంతో భవిష్యత్తులో హిమాలయ ప్రాంతాలైన హిమాచల్ ప్రదేశ్, నేపాల్ వంటి పలు ప్రాంతాల్లో కూడా తీవ్రమైన భూకంప ప్రభావం ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ ప్రభావం భారత ఈశాన్య రాష్ట్రాలతో పాటు ఉత్తర భారతదేశంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. టెక్టోనిక్ ప్లేట్ల నిరంతరం వస్తున్న ఈ మార్పులు? టిబెట్‌తో పాటు భారత భూభాగాన్ని కూడా విడదీస్తూ చివరికి భూమి మధ్యలో ఉన్న మెన్టెల్‌లో కలిపేస్తాయనే సిద్ధాంతం కూడా గట్టిగానే వినిపిస్తుంది.హిమాలయ ప్రాంతంలో భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ.. భూమి కింద ఉన్న టెక్టోనిక్ ప్లేట్లు మాత్రం తమ పని తాము చేసుకుపోతున్నాయి. ఏ ఖండాన్ని ఎటు చీల్చుతాయో తెలియకుండా కలవరం పుట్టిస్తున్నాయి. దేని కోసం మనుషులు ఘర్షణ పడుతున్నారో.. అది శాశ్వతం కాదని చెప్పకనే చెబుతున్నాయి.

## కార్మికుల సమస్యల పరిష్కరిస్తా

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 15 (ప్రజాకలం)మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని



మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. మున్సిపల్ కార్మికులకు రావాల్సిన ఒక నెల జీతం, ఒక నెల పి ఆర్ సి బకాయి గత ప్రభుత్వంలో పెంచిన మే నెలలో వెయ్యి రూపాయలు మొత్తం 7 నెలల వేతనంను ఒక కార్మికుని కి రావలసిన ఏడు వేల రూపాయలు మొత్తం 230 మంది కార్మికులు, బండ్ల రిపేర్లు, గ్లౌజులు, చీపిర్లు నెలనెలకు ఇవ్వాలని మా మున్సిపల్ కార్మిక సంఘం తరఫున కమిషనర్ కు కార్మికులు ఒక వినతిపత్రం ద్వారా కోరారు.స్పందించి కమిషనర్ సమస్యలేమైన త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## పసుపు బోర్డు ఏర్పాటు చేయడం శుభపరిణామం

**- పసుపు బోర్డు ఏర్పాటు అంశం వెనుకాల మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కవిత కృషి ఎంతో ఉంది - జె.డి సుమన్, బిఆర్ఎస్ నేత**

మెట్ పల్లి ప్రతినిధి జనవరి 15 (ప్రజా కలం)పసుపు బోర్డు ఏర్పాటు అంశం పై గత 10 ఏండ్లలో నిజామాబాద్ మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారి కృషి ఎంతో ఉందని హైకోర్టు అడ్వకేట్, బి ఆర్ ఎస్ నాయకులు జె.డి సుమన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... నిజామాబాద్ పసుపు బోర్డు ఏర్పాటు కై కవిత ఎంతగానో కృషి చేశారని గుర్తుచేశారు.ఎమ్మెల్యే ల బృందాన్ని ఢిల్లీ తీసుకెళ్లడం,పసుపు పండించే రాష్ట్రాల సిఎంలతో కేంద్రానికి లెటర్ లు ఇప్పించడం,పార్లమెంట్ లో పలుమార్లు ప్రస్తావించడం,పసుపు బోర్డు ఏర్పాటు అంశాన్ని జాతీయ స్థాయిలో తీసుకెళ్లడం మరియు మద్దతు ధర కోసం



హైదరాబాద్ లో పార్క్ హయత్ లో జరిగిన సమావేశంకు రైతులను తీసుకెళ్లి కేంద్రం నుండి వచ్చిన బృందానికి వివరించడంలో ఆమె కృషి ఎంతో ఉందని అన్నారు.కేంద్రం నిజామాబాద్ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని చాలాసార్లు అన్నారని, మొత్తానికి ఇప్పటికి ప్రకటించడం శుభపరిణామం అన్నారు.అది రైతులు ఎప్పటినుంచో కోరుతున్నదని అయితే బోర్డు ప్రకటించడమే కాదు దానికి తగినన్ని నిధులు ఇవ్వాలని అలాగే పసుపుకి మద్దతు ధర లేదని పసుపుకి మద్దతు ధర వచ్చేలాగా ఈ బోర్డు ప్రయత్నం చేయాలన్నారు. దీంతోపాటు జీడి, కొబ్బరి, కాఫీ బోర్డులు, ఆయా పంటల ధరలు తగ్గినప్పుడు అవే స్వయంగా పంటను కొని అంతర్జాతీయ మార్కెట్లోకి ఎగుమతి చేసే పరిస్థితి ఉందని పసుపు విషయంలో ఈ బోర్డు కూడా అలా చేస్తే మంచిదని దీంతోపాటుగా పరిశోధన మరింత పెంచి రైతుకు ఉపయోగ పడాలని సూచించారు. భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు కూడా. 2022-23 సంవత్సరంలో 11.61 లక్షల టన్నులతో ప్రపంచంలో మూడింట రెండో వంతు పసుపు భారత్ ఉత్పత్తి చేయగా, పసుపులో ప్రపంచ వాణిజ్యంలో భారత్ కు 62% వాటా ఉందని, 2022-23లో భారత్ నుంచి వివిధ దేశాలకు 1.534 లక్షల టన్నుల పసుపు, పసుపు ఆధారిత ఉత్పత్తులు ఎగుమతయ్యాయన్నారు.అయితే ఈ పసుపు బోర్డు ఏర్పాటు చేయడంలో మాత్రం రాజకీయ కోణం ఉందని, బి ఆర్ ఎస్ పార్టీ అడిగితేనో లేక కవిత అడిగితే మేము పసుపు బోర్డు ఇవ్వాలా అనే ఉద్దేశ్యంతోనే ఇన్ని రోజులు ఇవ్వలేదని అన్నారు.కానీ కవిత నిజాయితీగా చేసిన పోరాటం కృషి ని గొప్పది అని అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు లో జాప్యం అయిన, రాజకీయ కోణం ఉన్న ఇప్పటికైనా ఏర్పాటు చేయడం అభినందనీయం తెలిపారు.

## అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - గ్రామ సభల ద్వారా తుది లబ్ధిదారుల ఎంపిక**

**జనవరి 26 నుంచి 4 నూతన పథకాల అమలు**

**వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం వర్తింపు**

**20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమి లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

**ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి,జనవరి15: (ప్రజాకలం ప్రతినిధి)అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం మంథని లోని శ్రీ లక్ష్మీ భారతి ఫంక్షన్ హాల్ లో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ, తదితర అంశాలపై నిర్వహించిన మంథని నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయబోతున్న 4 నూతన పథకాలకు అర్హులైన లబ్ధిదారులను, అనర్హులను ఎంపిక చేసి గ్రామ సభ ల ద్వారా ఆ జాబితాను ఆమోదింప చేసుకోవాలని అన్నారు.గ్రామ సభ ల ద్వారా అన్నారు.ప్రతి రెవెన్యూ గ్రామాన్ని జీపి వారిగా మ్యాప్ చేయాలని అన్నారు.జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామ సభలో ఎంపిక చేసిన జాబితా పై ఏవైనా అభ్యంతరాలు వస్తే సంబంధిత ఎంపిడీఓ 10 రోజుల లోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సామాజిక ఆర్థిక సర్వే కింద మన పెద్దపల్లి జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎంపీడీవోలు,పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ లు నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు.గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను 75 గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల




ఆమోదింప చేసుకున్న జాబితా జనవరి 25 లోపు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసిల్దార్,మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు,రెవెన్యూ ఇన్స్పెక్టర్,సర్వేయర్లు,మైనింగ్,సంబంధిత అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా,గూగల్ మ్యాప్,రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు.రాళ్లు రప్పలు ఉన్న భూములు,సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు,పరిశ్రమల భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్,ఆహార శుద్ధి పరిశ్రమ.,నాలా కన్వర్షన్ జరిగిన భూములు,లేఔట్ ఉన్న భూములు,ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు,రొడ్ల భూములు,భవనాలు నిర్మించుకున్న భూముల,మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు.భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు.ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని ప్రొసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు ఉన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో స్క్రూటినీ నిర్వహించి 13.93 లక్షల దరఖాస్తులను మొదటి విడతలో పరిశీలనకు జిల్లాలకు అందిస్తున్నారని,మనకు వచ్చిన దరఖాస్తులను మరొకసారి చెక్ చేసుకోని,గ్రామాల వారీగా అర్హులను ఎంపిక చేసుకొవాలని,ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా అత్యంత పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు,ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని,ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేయాలని అన్నారు.జనవరి 23 లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని,గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని,జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని,జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి,జడ్పీ సీఈవో,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి రైతుల జీవితాల్లో సరికొత్త కాంతిని నింపాలి

**- జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి**

**- వివేక ఎఫ్ పి ఓ మరియు వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు**



మంగపేట జనవరి 15 (ప్రజా కలం ప్రతినిధి) సంక్రాంతి పండుగ రైతుల జీవితాల్లో సరికొత్త కాంతిని నింపాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు మంగళవారం మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా వివేక ఎఫ్ పి ఓ రైతు ఉత్పత్తిదారుల సంఘం మరియు వికాస్ అగ్రి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ పల్లె తల్లి వంటిదని ఏ దేశమేగినా పల్లె మూలాలు మరవద్దని అన్నారు సంక్రాంతి పండుగ అంటే రైతుల పండుగ అని సంక్రాంతి పర్వదినం రైతుల జీవితాల్లో కాంతిని నింపే విధంగా ప్రభుత్వాలు తోడ్పాటు అందించాలని ఆయన అన్నారు గంగిరెద్దు రూపంలో ఉన్న నందీశ్వరునికి సాంబశివరెడ్డి దంపతులు సాంప్రదాయ బద్ధంగా హారతి ఇచ్చి ఆహారం తినిపించి నూతన వస్త్రాలు సమర్పించారు అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు ఈ వేడుకల్లో మహిళలు వేసిన రంగవల్లులు పిండివంటలు గంగిరెద్దు విన్యాసాలు పిల్లల పతంగుల ఆటలు అలరించాయి ఈ కార్యక్రమంలో వివేక ఎఫ్ పీ ఓ కార్యాలయ సిబ్బంది బన్నూరి దరనిధర్ రెడ్డి జడ్డి పూర్ణ ప్రసాద్ వికాస్ అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్ లు చెట్టుపల్లి తిరుపతి రావు నేలపట్ల శేషారెడ్డి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు

**- సాంప్రదాయబద్ధంగా అలరించిన ఆటపాటలు**

**- పలుచోట్ల యువకులకు టోర్నమెంట్లు**

**- ఇళ్ళ ముందు కనువిపు చేసిన రంగవల్లులు**



ఇబ్రహీంపట్నం జనవరి 15 (ప్రజా కలం ప్రతినిధి)

మండలంలోని గోదుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యామాపూర్ ,వేములకుర్తి ,పక్కిర్ కొండాపూర్, బర్దిపూర్, ములరాంపూర్ ,ఏర్దండి, కోమటి కొండాపూర్, వర్షకొండ, ఇబ్రహీంపట్నం, అమ్మకపేట్, డబ్బా ,ఎర్రపూర్ గ్రామాలలో మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా గ్రామాలలో వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా సాంస్కృతి సాంప్రదాయాలను ఆచరిస్తూ గోదుర్ గ్రామం లో చిన్నారులు కు యువజన సంఘాలు ఆటపాట నిర్వహించాయి. పలు గ్రామాలలో సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. భోగి,మకర సంక్రాంతి, కనుమ సందర్భంగా మహిళలు తమ ఇంటి ముందు వాకిళ్లలో చక్కటి ముగ్గులు వేసి గొబ్బెమ్మలను పెట్టారు. పలు గ్రామాలలో ముగ్గుల పోటీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళలు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


**వ్యవసాయ మార్కెట్ ఆర్తి ట్రేడింగ్**

## గుమస్తాల కార్యవర్గ ఎన్నిక

**- అద్యక్షునిగా ఎనగందుల కనకయ్య**

పెద్దపల్లి,జనవరి 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ అర్తి,ట్రేడింగ్ గుమస్తాల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలో ఆర్తి,ట్రేడింగ్ గుమస్తాల అద్యక్షునిగా ఎనగందుల కనకయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కొలిపాక సాగర్,ప్రధాన కార్యదర్శిగా రావుల గోపి లు ఎన్నికైనట్లు ప్రకటించారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు అర్తి,ట్రేడింగ్ గుమస్తాలు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.తమ ఎన్నికకు సహకరించిన వారికి అద్యక్ష,కార్యదర్శులు ఎనగందుల కనకయ్య,రావుల గోపి లు కృతజ్ఞతలు తెలియజేశారు.అర్తి,ట్రేడింగ్ గుమస్తాల సమస్యలను పరిష్కరించేందుకు తాము కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కొలిపాక కృష్ణ,పెద్దకల్వల శ్రీనివాస్, రాజేష్,ఆలీ,కుమార్,శ్రీకాంత్,రాజిరెడ్డి, శ్రీనివాస్,శ్రీధర్ తోపాటు పలువురు గుమస్తాలు పాల్గొన్నారు.



# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

గురువారం, జనవరి 16, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి




## పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



ఎండపల్లి, ధర్మపురి జనవరి 15 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ధర్మపురి మండలం తుమ్మెనాల గ్రామానికి చెందిన నక్క విజయ్ కుమార్ తండ్రి శంకర్ వయసు 30 సంవత్సరాలు కులము మాల అను అతడు జీవన ఉపాధి కొరకు పోలాండ్ దేశం కు వెళ్లి వస్తుంటాడు, తాను పోలాండ్ దేశంలో ఉన్నప్పుడు తన స్నేహితులకు డబ్బు ఇచ్చినాడు కాని తన స్నేహితులను డబ్బు అడుగ గా ఇవ్వకపోవడంతో మనస్తాపం చెంది తేదీ 12.01.2025 రోజున సుమారు ఉదయం 11:30 గంటలకు తమ యొక్క చేనులో ఏదో పురుగుల మందు త్రాగినాడు చికిత్స గురించి ధర్మపురి హాస్పిటల్ తీసుకుపోవుగా అతని పరిస్థితి విషమంగా ఉండడం వలన అక్కడి నుండి అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో చూపించి అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని వన్ ఆసుపత్రి అక్కడి నుండి రేణే ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించగా అనగా తేదీ 15.01.2025 బుధవారం రోజున మధ్యాహ్నం సుమారు 02:00 గంటలకు చనిపోయాడు. తన తల్లి అయిన నక్క నరసవ్వ భర్త శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మపురి ఎస్సై పి ఉదయ్ కుమార్ తెలిపారు.

## షాట్ ఫైర్ కార్మికుని పై దాడి చేసిన హెడ్ ఓవర్ మెన్..



గోదావరిఖని, జనవరి 15: (ప్రజా కలం ప్రతినిధి) ఆర్జీ1 ఏరియాలోని జీడికే11 ఇంక్లైన్ లో షాట్ ఫైర్ మేడ అజయ్ పై హెడ్ ఓవర్మెన్ శ్రీనివాస రావు బుధవారం దాడి చేశారు. ఈ సందర్భంగా బాధితుడు అజయ్ మాట్లాడుతూ దళితుడు అనే నెపంతో కక్ష గట్టి రోజు వేధిస్తుండేవాడని, బుధవారం డ్యూటీ సమయంలో కార్మికుల సమక్షంలో దాడికి పాల్పడ్డాడని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కార్మికులు యాజమాన్యానికి తెలపడంతో సింగరేణి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. రోజు కులం పేరుతో దూషించడమే కాకుండా, తనపై హత్యాయత్నానికి పాల్పడిన హెడ్ ఓవర్మెన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా సింగరేణి అధికారులు హెడ్ ఓవర్మెన్ ని కేసు నుండి తప్పించడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని కార్మికులు తెలిపారు. ఇందులో భాగంగానే మెడికల్ రిపోర్టులో ఉద్యోగి చెవి నొప్పి ఉందని సింగరేణి ఆసుపత్రికి తరలించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు ఉద్యోగులు కోరారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి మార్చి 31..

గోదావరిఖని, జనవరి 15: (ప్రజా కలం ప్రతినిధి) లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్



(ఎస్ఆర్ఎస్ ) ధరఖాస్తుల పరిష్కారానికి మార్చి 31,2025 ఆఖరి గడువుగా నిర్ణయించిన నేపథ్యంలో గతంలో ధరఖాస్తు చేసుకున్న వారు వెంటనే నగరపాలక సంస్థ కార్యాలయంలోని పట్టణ ప్రణాళికా విభాగంలో సంప్రదించాలని కమీషనర్ (ఎఫ్ఏసీ), పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణశ్రీ ఒక ప్రకటనలో కోరారు. గడువు తేదీ ముగిసే లోపు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పిస్తే స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్ననాటి విలువపై 14శాతం మొత్తాన్ని రుసుంగా చెల్లిస్తే సరిపోతుందని అదే గడువు తేదీ దాటిన పక్షంలో అప్పటి తాజా మార్కెట్ విలువ ప్రకారం ఎక్కువ రుసుం చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. ఈ పథకానికి ధరఖాస్తు చేసుకున్నవారు వెంటనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఖని కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్




గోదావరిఖని, జనవరి 15: (ప్రజా కలం ప్రతినిధి)గోదావరిఖని, పీజీ కాలేజీ గ్రౌండ్ వేదికగా ఖని కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ఘనంగా కైట్ ఫెస్టివల్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ముఖ్య అతిథిగా హాజరై ముందుగా భోగి మంటలను అంటించి అనంతరం కైట్ ఫెస్టివల్ పాల్గొని పతంగిని ఎగరవేశారు. ఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన రాజకీయ నాయకులు మేధావులు, సింగరేణి కార్మికులు,వ్యాపార వేత్తలు, యువకులు,విద్యార్థులు,సంబంధ వార్గాల ప్రజలందరూ కుటుంబ సభ్యులందరూ అధికసంఖ్యలో హాజరయ్యి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఖని కల్చరల్ క్లబ్ నిర్వహణ కమిటీ జంగపల్లి నినిత్, కల్వల రంజిత్,కుక్కల సాయికృష్ణ,మెట్టు వినేష్, బోటుక మహేష్ అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జనవరి 15 (ప్రజా కలం)కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని నిర్వహించినఐలపూర్ గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఈరోజు బహుమతులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని నిర్వాహకులను అభినందిస్తున్నానని యువకులు క్రీడల్లో రాణించాలని కోరారు ఈ పోటీల్లో 11 జట్లు పాల్గొన్నాయి విన్నర్ గా ఆర్ఆర్ వై జట్టు నిలవగా రన్నర్ గా జె బి వై జట్టు నిలిచాయి ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలేటి మహిపాల్ రెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కరిపిల్లి అజయ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు నాగునురి గంగాధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క సుధీర్ తదితరులు పాల్గొనగా స్పాన్సర్ గా కరిపెల్లి అజయ్ రెడ్డి వ్యవహరించారు



# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి,జనవరి15:(ప్రజాకలం ప్రతినిధి) ప్రభుత్వం జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించే 4 నూతన కార్యక్రమాల ద్వారా పారదర్శకంగా అర్హులకు లబ్ధి చేకూర్చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం అమర్ చంద్ కళ్యాణ మండపంలో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు,నూతన రేషన్ కార్డుల జారీ,తదితర అంశాలపై నిర్వహించిన పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసిల్దార్,మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు,రెవెన్యూ ఇన్స్పెక్టర్,సర్వేయర్లు,మైనింగ్ అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా,గూగల్ మ్యాప్,రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు,సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు,పరిశ్రమల భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్,ఆహార శుద్ధి పరిశ్రమ),నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు,రొడ్ల భూములు,భవనాలు నిర్మించుకున్న భూముల,మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని,2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. సామాజిక ఆర్థిక సర్వే కింద మన పెద్దపల్లి జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎంపీడీవోలు,పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను 75 గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు ఉన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. మన అర్జిల్లాకు పరిశీలనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను మరొకసారి చెక్ చేసుకోని,గ్రామాల వారీగా అర్హులను ఎంపిక చేసుకోవాలని,ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా అత్యంత పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు,ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేయాలని అన్నారు. జనవరి 23 లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని,గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని,జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని,జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి,జడ్పీ సీఈవో నరేందర్,డిసిఒ శ్రీ మాల, ఆర్డీవో గంగయ్య,మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,తాహసిల్దార్ రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

### - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు



పెద్దపల్లి,జనవరి 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాదర వేణి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్స్ బుధవారం సాయంత్రం ముగిసాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణా రావు బహుమతులను అందించారు. అనంతరం ఎమ్మెల్యే క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ క్రీడల్లో ఓడినా గెలిచినా నైపుణ్యం అభివృద్ధి చెందుతుందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. తెలుగు వారి సంస్కృతీ,సంప్రదాయాలను ప్రతిబింబింప చేసే సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ క్రీడ అయినటువంటి కబడ్డీ టోర్నమెంట్స్ నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడలు క్రమశిక్షణకు దోహదపడతాయన్నారు. ఈ టోర్నమెంట్స్ ను స్ఫూర్తిగా తీసుకొని అన్ని గ్రామాల్లో ఇలాంటి గ్రామీణ క్రీడలు నిర్వహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. విజేతగా నిలిచిన వెంకట్రావుపల్లి జట్టుకు రూ. 10వేల నగదు బహుమతిని,రన్నర్ గా నిలిచిన కాపులపల్లి జట్టుకు రూ. 5 వేల నగదు బహుమతిని,షీల్డ్ లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్,మాజీ ఎంపిటిసి ఎడెల్లి శంకర్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యాల నరేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జడల రాజు,గ్రామ శాఖ అధ్యక్షుడు సాయి,సుకన్య,గాజుల ప్రవీణ్,నల్లపు తిరుపతి,పిట్టల స్వామి,పలువురు పార్టీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ ప్రతి ఇంట్లో వెలుగులు ఇవ్వాలి



గోదావరిఖని, జనవరి 15: (ప్రజా కలం ప్రతినిధి) సంక్రాంతి పండుగ ప్రతి ఇంట్లో వెలుగులు ఇవ్వాలని, ఆర్జీ1 సింగరేణి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కె.వి. శీరిష అన్నారు. జ్యోతి నగర్, ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో హిందు వాహిని మేడి తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళల ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించారు. అనంతరం శిరీష మాట్లాడారు. గత కోన్ని ఏండ్లుగా మేడి తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళలకు ముగ్గుల పోటీలు కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మన సంస్కృతి అద్దం పట్టేలా మహిళలు ముగ్గులు వేయడం బాగుందన్నారు. కళకళలాడే ముంగిటరంగవల్లులు.. బసవన్నల ఆటపాటలు మనకే స్వంతమయిన ఆచారాలు పండగ సంతోషాన్ని పంచాలని. ప్రతి కుటుంబంలో అందరూ సుఖ సంతోషాలతో గడపాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని పేర్కొన్నారు. గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల తోపాటు కన్సోలేషన్ కాకుండా ముగ్గుల పోటీలో పాలుపంచుకున్న ప్రతి మహిళకు ప్రోత్సాహ బహుమతి అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి జాయింట్ సెక్రెటరీ బీనా సింగ్ తో పాటు ఇందారం సునీత, కొంక అన్నపూర్ణ, హిందు వాహిని బాధ్యులు సంతోష్ రెడ్డి, సతీష్, శ్రీకాంత్, సాయి, శివ, నరేష్, చిరంజీవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎకో టూరిజం హబ్ ను ఏర్పాటు చేయండి

### - కేంద్ర పర్యాటక శాఖ మంత్రికి శ్రీధర్ బాబు వినతి



పెద్ధపల్లి,జనవరి 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లాలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎకో టూరిజం హబ్ ను ఏర్పాటు చేయాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర శకావత్ ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్ధిల్ల శ్రీధర్ బాబు కోరారు. బుధవారం ఢిల్లీ పర్యటనలో ఉన్న శ్రీధర్ బాబు కేంద్రమంత్రిని కలిసి మంథని నియోజకవర్గ పరిధిలోని గోదావరి నది ఒడ్డున వెలిసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయానికి వేయ్యేళ్లకు పైగా చరిత్ర ఉందని,ఈ ఏడాది మే నెలలో సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. 30 లక్షల నుంచి 40 లక్షల మంది ఇక్కడ పవిత్ర స్నానాలను ఆచరించేందుకు వస్తారని అంచనా వేస్తున్నామని వివరించారు. 2027 లోనూ ఇక్కడే గోదావరి పుష్కరాలు జరగనున్నాయని,ఆ సమయంలో కోటి మందికి పైగా భక్తులు వచ్చే అవకాశముందన్నారు. సోమ్ నాథ్, కేదార్ నాథ్,మహాకాళేశ్వర్,అయోధ్య, కాశీల మాదిరిగా ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ ఆలయాన్ని అభివృద్ధి పరచాలని కోరారు. ఇదే నియోజకవర్గంలో సుమారు 1200 ఏళ్ల చరిత్ర కల్గిన రామగిరి కోట ఉందని రామాయణం లోనూ దీని గురించిన ప్రస్తావన ఉందన్నారు. రాముడి ఆలయాలు,ఎన్నో ఔషధ మొక్కలతో కూడిన ఈ ప్రాంతానికి ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రానికి కావాల్సిన అన్ని ఆకర్షణలు ఉన్నాయని అందుల్ల స్వదేశీ దర్శన్ 2.0 పథకంలో బాగంగా నిధులు మంజూరు చేసి ఎకో టూరిజం హబ్ ను ప్రపంచంలోనే ప్రఖ్యాతి చెందేవిధంగా ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి గాను కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు.

## అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు- 2025 అవార్డుల ప్రధానం

### - ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా.సరోజనమ్మ

జగిత్యాల, జనవరి 15 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జనవరి 20 న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే జాతీయ ఐకాన్ అవార్డుకు వివిధ రంగాలలో సేవలు అందించిన వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, సావిత్రి బాయి జ్యోతి రావు పూలే జయంతిని పురస్కరించుకొని సావిత్రి బాయి పూలే జాతీయ ఐకాన్ అవార్డు, రెబల్ స్టార్ కృష్ణంరాజు జయంతిని పురష్కరించుకుని రెబల్ స్టార్ కృష్ణంరాజు ఐకాన్ అవార్డు, నందమూరి జాతీయ ఐకాన్ అవార్డు,, స్వామి వివేకానంద జాతీయ ఐకాన్ అవార్డు, బాక్సర్ మహమ్మద్ అలీ జాతీయ ఐకాన్ అవార్డులు ఇస్తున్నామని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. సరోజనమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరికీ ఆహ్వానము పలుకుతూ ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు అందరూ పాల్గొనేలా ఆటలు, పాటలు, కోలాటం, ముగ్గులు, ఫ్యాషన్ షో, ఫ్యాషన్ డిజైనర్, చిత్రకళలు, కూచిపూడి, జానపదం, ఫైటర్స్, వెండి తెర, బుల్లి తెర మొదలగు 64 రంగాల కళాకారులను ఆహ్వానిస్తున్నామని, అర్హులైన వారు 16-01-2025 తేదిలోగా అవార్డుల కొరకు దరఖాస్తు ఫారం నింపి పంపించాలని, ఈ కార్యక్రమం తేది:20-01-2025 సోమవారం ఉదయం 9.00 గం.ల నుండి మధ్యాహ్నం 12.00 గం.ల వరకు నిర్వహిస్తున్నామని, స్థలం:రవీంద్రభారతి మెయిన్ హాల్ హైదరాబాద్ లో ఉంటుందని తెలిపారు. వివరాలకోసం అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సరోజనమ్మ. ఫోన్ నెంబర్ లు 6302908528, 9705313061 సంప్రదించగలరని తెలిపారు.



## నంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### - ట్రాఫిక్ సీఐ బర్ల అనిల్ కుమార్

పెద్దపల్లి,జనవరి:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

వాహనదారులు నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగితే కేసులు నమోదు చేస్తామని పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన కోడళ్ళ లో నంబర్ ప్లేట్లు లేని వాహనాలను అదుపులోకి తీసుకొని జరిమానాలు విధించారు. అనంతరం వాహనదారులు నంబర్ ప్లేట్లు వేసుకున్న తర్వాత వాహనాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ అనీల్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు ముందు,వెనక తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలన్నారు. నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపడం, స్టిక్కర్స్ వేయడం,వంచడం,ట్రిపుల్ రైడింగ్,సౌండ్ పొల్యూషన్ వంటివి చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అట్టి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని,లేకపోతే జరిమానాలు తప్పవన్నారు. జిల్లా కేంద్రంలో ప్రతినిత్యం వాహనాల తనిఖీతోపాటు బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్,డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష పడుతుందన్నారు. ఈ తనిఖీలలో సీఐ తోపాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## గైనకాలజిస్ట్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి,జనవరి 15:(ప్రజాకాలం జిల్లాప్రతినిది) పెద్దపల్లి జిల్లాలో గల వైద్య విధానపరిషత్ పరిధిలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మంథని లో ఖాళీగా వున్నా గైనకాలజిస్ట్ పోస్టును ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయనుట్లు వైద్య విధానపరిషత్ జిల్లా సూపరింటెండెంట్ కె.శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఆసక్తి గల వైద్యులు వారి యొక్క దరఖాస్తుతోపాటు బయోడేటాను పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి నందు అందజేయాలని,మిగతా వివరాలకు 8499061999 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని జిల్లా సూపరింటెండెంట్ కె.శ్రీధర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం..



గోదావరిఖని, జనవరి 15: (ప్రజా కలం ప్రతినిధి) గోదావరిఖని ప్రెస్ క్లబ్ సభ్యుడు సిరిశెట్టి చిరంజీవి ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఆయన బిగ్ టీవీ రిపోర్టర్ గా పనిచేస్తున్నాడు. మృతిచెందిన చిరంజీవి కుటుంబానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆర్థిక సాయాన్ని అందించారు. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ గాంధీనగర్ లోని చిరంజీవి ఇంటికి వచ్చి ఆయన భార్య, పిల్లలను ఓదార్చారు. అనంతరం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వపరంగా కూడా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ పక్షాన ఎమ్మెల్యేకు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకటాపూర్లో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం

ఎల్లారెడ్డి జనవరి 15 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని వెంకటపూర్ గ్రామంలో బుధవారం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ, కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ టి స్వచ్ఛంద సంస్థ క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆ సంస్థ కౌన్సిలర్ మన్నె క్రిష్ణ మాట్లాడుతూ, మనం



మన ఆర్థిక నిర్ణయాలను సమర్థవంతంగా తీసుకుని ఆర్థిక సంక్షేమాన్ని సాధించటమే ఆర్థిక అక్షరాస్యత అన్నారు. ప్రజలందరూ సంపాదించే సంపాదనలో కొంత మొత్తాన్ని మన, మన పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయాలని, ప్రైవేటు పెట్టుబడి సంస్థలలో కాకుండా, బ్యాంకులలో పొదుపు చేయాలని సూచించారు. బ్యాంకులలో పొదుపు చేయాలంటే మనకు బ్యాంకు ఖాతా ఉండాలని, మన ఖాతాను మనం సక్రమంగా వాడినట్లయితే బ్యాంకు నుండి సూక్ష్మ రుణాలను పొందవచ్చని తెలిపారు. వీటి ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవచ్చని, ఏటీఎం వాడకం గురించి అందరూ తెలుసుకోవా లన్నారు. ప్రజా ప్రయోజత పథకాలైనా పి ఎం జె జె బి వై, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ జక్కుల శివప్రసాద్, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

### - ఆర్డీవో మన్నే ప్రభాకర్

ఎల్లారెడ్డి జనవరి 15 ప్రజా కలం ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల్లో నేటి నుండి నిర్వహించ తలపెట్టిన రేషన్ కార్డుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం ఎల్లారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాలకు సంబంధించి వారి కోసం గ్రామ పంచాయతీ ప్రకారం ముసాయిదా జాబితా తయారు చేయడం జరిగిందన్నారు. ఈ సర్వే లో బాగంగా అర్హత కలిగిన వ్యక్తి ఒకే ఒక కార్డులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆహార భద్రత కార్డులో సభ్యుల చేర్పులు, తొలగింపులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ మహేందర్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రకాష్, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.







## గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు

### ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి

### దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 15.

రాయపోల్ మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, పాడిపంటలతో జీవించాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం రాయపోల్ మండల పరిధిలోని అనాజీపూర్ గ్రామంలో ఆయన దుర్గమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ జాఫర్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిని సాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండి గ్రామస్తులందరూ ఆర్థికంగా సుఖసంతోషాలతో, ఏలాంటి రోగాలు రాకుండా కలకాలం జీవించాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్, మండల నాయకులు పాల రామ గౌడ్, కృష్ణారెడ్డి, యాసీన్, నరేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కిషన్, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ముగిసిన ఎంఎస్ఎస్ఓ క్రికెట్ టోర్నీ

గజ్వేల్:15 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన సందర్భంగా గజ్వేల్ లో మైనంపల్లి సేవాసమితి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బురుజు కింది ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నీ గత మూడు రోజులుగా అట్టహాసంగా నిర్వహించి బుధవారం క్రికెట్ టోర్నీ ముగింపు వేడుకలు వైభవంగా నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం బురుజుకింది ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు హనుమంతరావు జన్మదిన సందర్భంగా గజ్వేల్ లో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీకి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మోహన్న గారి రాజు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఇక్బాల్, కాంగ్రెస్ యువ నాయకులు గాడిపల్లి అనూప్, బంగారు రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పంజలా రవి గౌడ్, సమీర్, లతీఫ్, హరి చంద్ర ప్రసాద్, షేర్ల భాస్కర్, ఎమ్మెస్ యాదవ్, ఖాజా, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## విఠల్ సాయన్న ఆస్పత్రి పేరులో "యాదవ" నామకరణకు కృషి



ముంబై,(ప్రజా కలం ప్రతినిధి)జనవరి 15:

ముంబై నిర్మాణంలో మన కురుమ గొల్ల ముద్దుబిడ్డ విఠల్ సాయన్న ప్రముఖ పాత్ర ఉందన్న విషయం విధితమే. థానే జిల్లా సిటీలో 1936లో సాయన్న సామాన్యప్రజల కోసం హాస్పిటల్ నిర్మించారు. దీనికి అనుకోని నర్సుల కోసం వసతి గృహం, ధర్మశాలలను కూడా నిర్మించిన ఘనత ఉంది. దీనికి అప్పట్లో "వి.సా థానే జిల్లా ఆస్పటల్" అని పేరు పెట్టారు. అయితే గత రెండేళ్ల నుంచి అట్టి ఆసుపత్రి పునరుద్ధరణలో ఉండడం వల్ల గత ఏడాది నుంచి తీన్ హాథ్ స్థలంలో ఈ వేడుకలు జరుతున్నాయి. మంగళవారం "విఠల్ సాయన్న యాదవ్ జయంతి ఉత్సవ సమితి" ఆధ్వర్యంలో అదే ప్రణగంలో ఆయన 159వ జయంతి ఘనంగా నిర్వహించారు. గత 16ఏండ్ల నుంచి జన్మదిన వేడుకలు జరుపుతూనే, అదే సమయంలో ఆసుపత్రి పేరులో "వి.సా" కు బదులుగా "విఠల్ సాయన్న"గా నామకరణం చేయాలని సమితి సభ్యులు సంబంధిత అధికారులకు వినతి పత్రాలిచ్చారు. అనంతరం అది రూపుదాల్చింది. ఇందులో ఆస్పత్రి డా. కైలాస్ పవార్ తోసహా భోగ సుదర్శన్ పద్మశాలి, మిలింద్ సెలార్, సిరిమల్లె శ్రీనివాస్, మూలనివాసి మాలజీ తదితర్ల కృషివుంది. నేటీ కార్యక్రమంలో స్టేజిపై ఫ్యామిలీ సభ్యులైన జగన్నాథ్ ఎన్.యాదవ్, లలీత ఎచ్.యాదవ్, హితేంద్ర ఎచ్.యాదవ్, దిగంబర్ వి.యాదవ్ లతోపాటు వక్తగా జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ కైలాస్ పవార్ మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్ నెలలో నూతన హాస్పిటల్ భవ్యదివ్యంగా రూపుదిద్దుకొని ప్రారంభం కానున్నదని, ఆసుపత్రి పేరులో "యాదవ్" పదం జోడిస్తూ "విఠల్ సాయన్న యాదవ్ థానే సివిల్ హాస్పిటల్" గా బోర్డు పెట్టనున్నామని, విగ్రహం తోపాటు ఆయన చరిత్రను ప్రజలకై ఏర్పాటు చేయనున్నామని సభ ముఖాన హామీచ్చారు. డాక్టర్ విలాస్ సాల్వే సాయన్నపై ఓ పద్యం ఆలపించారు. జిల్లా అడిషనల్ సివిల్ సర్జన్ డా. ధీరజ్ మహాన్గాడే, డా. మృణాళిని, "సమితి" ప్రముఖుడైన బోగ సుదర్శన్, అనసూయ బోగ, మిలింద్ సెలార్, బొమ్మకంటి లక్ష్మణ్, నడిగొట్టు శ్రీనివాస్, ఎన్.గణేష్ నాయి, ఎన్.తిరుపతి నాయి, మహేసుల సాగర్, విలాస్ మోరె, సభకు మూలనివాసి మాలజీ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 15.

రాయపోల్ మండల పరిధిలోని ముంగిసపల్లి ఎస్సీ కాలనీలో సంక్రాంతి సంబరాలు మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతలు వేగువ జామున లేచి ఇళ్ళ ముందు రంగురంగుల ముగ్గులు వేసి, ఆవు పేడతో గొబ్బెమ్మలు నవధాన్యాలు రేగుపల్లి పూలు పెట్టి పూజలు నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో పిల్లలకు భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. ఆలయాల్లో చిన్న పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఇంటింటా పిండి వంటలు చేసి చిన్న పెద్ద అనే తేడా లేకుండా సంతోషంతో పండగ వాతావరణంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.





## ఏటిగడ్డ కిష్టపుర్ లో ఘనంగా ముగ్గుల పోటీలు

గజ్వేల్:15 జనవరి 2025 (ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలోని అర్ అండ్ అర్ కాలనీ ఎటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో ఏ ఏం సి డైరెక్టర్ వై నరసింహారెడ్డి, గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సా రెడ్డి, ఏ ఏం సి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సమీర్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గ్రామ యువతులు పాల్గొని సంస్కృతి సంప్రదాయాల కు అద్దం పట్టే విధంగా ముగ్గులు వేయడం చాలా సంతోషకరమైన విషయంఅని ఇట్టి కార్యక్రమం నిర్వహించిన ఏఏంసి డైరెక్టర్ వై నర్సింహారెడ్డి, గ్రామ యువత చెప్యాల రాజశేఖర్ రెడ్డి, కూరాకుల రమేష్, లాస్కరి సత్తయ్య, వై ప్రమోద్, అర్ కిష్టా గౌడ్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగం రమేష్ గౌడ్, కర్ణకర్ రెడ్డి ఏం సి డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, దప్పు గణేష్, రమేష్, గ్రామ యువకులు తదితరులు పాలొగొన్నారు.



## ప్రయాస-2024 ఫైనల్ రౌండ్ కు ఎన్నికైన దామరకుంట విద్యార్థిని లింగా వైష్ణవి

గజ్వేల్ నియోజకవర్గం:15 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

జాతీయస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎన్ సిఈ ఆర్ టి ఢిల్లీ వారి ఆధ్వర్యంలో వినూత్నమైన ప్రాజెక్ట్స్ ఎంపికలో భాగంగా ఆన్ లైన్



నిర్వహించబడుతున్న పోటీల్లో భాగంగా,తెలంగాణ రాష్ట్రంలోనే ప్రయాస-2024 లో ఎన్నికైన ఏకైక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట, మర్కూక్ మండలం. సిద్దిపేట జిల్లాకు చెందిన విద్యార్థిని లింగ వైష్ణవి 9వ తరగతి వారి యొక్క గైడ్ టీచర్ వై చిన్న బ్రహ్మయ్య భౌతిక శాస్త్రం వారి అధ్వర్యంలో ప్రయాస రెండవ దశ(ఫైనల్ రౌండ్) కు ఎన్నిక కావడం పట్ల జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రస్తుతం మండల విద్యాధికారి ఏ వెంకట్ రాములు పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు పి.బాల్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ,ఈ చివరి దశలో కూడా విద్యార్థి ఉత్తమ ప్రదర్శన చేసి విజయం సాధించానని ఆశాభావం వ్యక్తంచేశారు.

## మానవత్వం చాటుకున్న నాగు ముదిరాజ్

గజ్వేల్:15 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ బీజేపీ సీనియర్ నాయకుడు నాగు ముదిరాజ్ తమిళనాడు వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు ఈ సందర్భంగా నాగు ముదిరాజ్ మాట్లాడుతూ తమిళనాడు కు చెందిన బీజేపీ క్రియాశీల కార్యకర్త బోరు బండి పై పనిచేస్తూ ఉన్న క్రమంలో బోర్ బండి నుండి గజ్వేల్ బైపాస్ వద్ద రోడ్డుపై వదిలిపెట్టారని తను తమిళనాడు వెళ్లడానికి దారి ఖర్చులకోసం గజ్వేల్ బిజెపి కార్యాలయానికి రావడం జరిగిందని వారికి దారి ఖర్చుల నిమిత్తం బిజెపి నాయకులు మనోహర్ యాదవ్, నాయిని సందీప్, బారు అరవింద్, సురేష్, బండారు మహేష్ అందరం కలిసి తమిళనాడు వ్యక్తి దారి ఖర్చులకోసం ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు



## బీజేపీ తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షురాలుగా
# బరిగెల హేమలత రాజు గౌడ్

**బిజెపి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా**

మహేశ్వరం, జనవరి 15, (ప్రజా కలం)



బీజేపీ తుక్కుగూడ అధ్యక్షురాలుగా బరిగెల హేమలత రాజు గౌడ్

బీజేపీ తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షురాలుగా బరిగెల హేమలత రాజు గౌడ్ ను బిజెపి పార్టీ నియమించింది. భారతీయ జనతా పార్టీ తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షురాలుగా నన్ను నియమించిన సందర్భంగా పార్టీ పెద్దలకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి కి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ కి తుక్కుగూడ మున్సిపల్ మాజీ అధ్యక్షులకు, కౌన్సిలర్లకు, సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నా పై ఎంతో నమ్మకంతో పార్టీ ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పార్టీ అభివృద్ధికై మరింత కష్టపడి పనిచేస్తానని అన్నారు. తుక్కుగూడలో అభివృద్ధి కోసం సమిష్టిగా నాయకులందరితో కలిసి పనిచేస్తానని బరిగెల హేమలత రాజు గౌడ్ అన్నారు.

## మృతుడి కుటుంబానికి భరోసా
### మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



కడ్తాల్, జనవరి 15,(ప్రజా కలం)

కడ్తాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త శివ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు నర్సింహ్మా రెడ్డి కడ్తాల్ గ్రామంలో శివ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సాయం అందించి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు. పదవులు ఉన్న లేకున్నా ప్రజాసంక్షేమై తమ ధ్యేయమని, ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని కుటుంబానికి భరోసానిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, రైతు డైరెక్టర్ నర్సింహ్మా, గురిగళ్ల రామచంద్రయ్య,ముత్తి కృష్ణ,జంగయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కార్యకర్తను కోల్పోవడం బాధాకరం

- మహేష్ మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన
- మాజీ సింగల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి



మహేశ్వరం, జనవరి 15, (ప్రజా కలం)

మహేష్ కార్యకర్తను కోల్పోవడం బాధాకరం అని మాజీ సింగల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ లోని బూత్ నెం 242 బిజెపి అధ్యక్షుడు కే మహేష్ యాదవ్ పతంగులు ఎగరేస్తూ ప్రమాద వశాత్తూ జారి బిల్డింగ్ పై నుండి కిందపడి మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నేత, మాజీ సింగల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి విచ్చేసి మృత దేహానికి పూల మాల , బిజెపి జెండా కప్పి నివాళులు అర్పించారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మహేష్ మరణం బాధాకరం ఒక చురుకైన కార్యకర్తను కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు, వారి కుటుంబానికి బిజెపి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కె సోమేశ్వర్, టి రమేష్ ముదిరాజ్, వి గోపి, కాశీరామ్ యాదవ్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## నియమ నిబంధన ప్రకారం తప్పులు లేకుండా సర్వే చేయాలి: బిజేయంసీ కమిషనర్ శరత్ చంద్ర




జనవరి15 రాజేంద్రనగర్-(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల లబ్ధిదారుల సర్వేను నిబంధన ప్రకారం తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి శరత్చంద్ర అధికారులను సిబ్బందిని ఆదేశించారు. బుధవారం హిమాయత్ సాగర్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ హాల్ యందు అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మేయర్ మద్దెల లతతో బీజేఎంసీ కార్పొరేటర్లు, మేనేజర్ మంజులత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. యాదయ్యతో కలిసి హాజరయ్యారు. వార్డు ఆఫీసర్లు,ఫీల్డ్ వెరిఫికేషన్ ఆఫీసర్లు, నియమ నిబంధనలు తెలుసుకోవాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను కమిషనర్ శరత్చంద్ర వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సర్వేను పారదర్శకంగా నిర్వహించే ఎలాంటి తప్పులు లేకుండా సర్వే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజేఎంసీ వార్డ్ ఆఫీసర్లు, ఫీల్డ్ వెరిఫికేషన్ ఆఫీసర్లు, పలువురు కార్పొరేటర్లు, సెక్షన్ ఆఫీసర్లు, సూపర్వైజర్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రావిరాల కబడ్డీ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న పూర్వ విద్యార్థులు

- కబడ్డీ పోటీలు ఆడడంలో సంతృప్తినిచ్చాయి
- ఎస్ఎస్సి సింహం బ్యాచ్ కెప్టెన్ జి కుమార్

మహేశ్వరం, జనవరి 15,(ప్రజా కలం)





ఎస్ఎస్సి సింహం బ్యాచ్ కెప్టెన్ జి కుమార్

ప్రతి సంవత్సరం రావిరాల గ్రామంలో సంక్రాంతి పండుగ రోజునాడు కబడ్డీ పోటీలు నిర్వహిస్తా-రు.సంక్రాంతి సంబరాల కబడ్డీ పోటీలో చక్కటి ప్రతిభను 1989–1990 సింహం బ్యాచ్ వాళు 50 ఏళ్లు పైబడిన ఉన్న అయినా ఇంకా 20 ఏళ్ల కుర్రాళ్ళు గా ఆడారు వీళ్లు ఆట మొదలు పెట్టి నుంచి గ్రౌండ్లో చప్పట్లు కేరింతలు కొట్టారు. వీళ్లు ఆడుతున్నంత సేపు ప్రేక్షకుల ఆనందాలు సంతోషాన్ని కలిగించారు. ఒక విధంగా చెప్పాలంటే కన్నుల పండుగ నిర్వహించారు. వీళ్ళ ఆటఆడడం వలన చూసేవాళ్ళకు వయసు పైబడిన వాళ్లకు మేము కూడా ఆడితే బాగుంటుందని అనుకున్నారు. సంక్రాంతి పండక్కు అందరు కోళ్ల పందాలు చేస్తారు. కానీ రావిరాల గ్రామంలో మాత్రం కవర్ పోటీలు నిర్వహిస్తారు. ఈ గ్రామంలో ఇది హైలెట్ పోటీలు నిర్వహించడం విశేషం

## కేపీఎల్, ఆర్పీఎల్ విజేతలకు బహుమతులను అందజేసిన
# కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్



కడ్తాల్ , జనవరి 15, (ప్రజా కలం)

కడ్తాల్ మండలంలోని కోర్షకొండ తండా లో నిర్వహించిన కోర్షకొండ తండా ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) విజేతలకు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మొదటి బహుమతిని అందించారు. మొదటి విజేతలకు (బుడియా బాపు టీమ్) జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10000 రూపాయల నగదు బహుమతి అందించగా, రెండో బహుమతి (తుల్జా భవాని) విజేతలకు మాజీ 12వ వార్డు సభ్యులు సౌజన్య రాజు నాయక్ 5000 రూపాయల నగదు బహుమతి అందించారు. అలాగే రేఖ్యా తండాలో రేఖ్యా తండా ప్రీమియర్ లీగ్ (ఆర్పీఎల్) మొదటి విజేతలకు పాత్లావత్ శ్రీధర్ 50,000 వేల రూపాయల నగదు బహుమతిని దశరథ్ నాయక్ చేతుల మీదుగా కెప్టెన్ వినోద్ నాయక్ కు అందించారు. రెండు బహుమతి వర్త్యావత్ రఘువీర్ ఇచ్చిన 20,000 వేల రూపాయలను కెప్టెన్ శ్రీను నాయక్ కు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ డైరెక్టర్ సేవ్య నాయక్,నాయకులు రాములు, శ్రీను నాయక్, కోటియ్య రాజు నాయక్, వీర దేవ్ గోపాల్, భాస్కర్, శ్రీను,సూర్య, రాజశేఖర్, భాస్కర్, మహేష్ కుమార్, వినోద్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ వైస్ ఎంపీపీ జన్మదిన వేడుకలు

**మాజీ వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన**

**కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్**



అమనగల్, జనవరి 15, (ప్రజా కలం)

అమనగల్లు మండల మాజీ వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి జన్మదిన వేడుకలు అమనగల్లు మండలం మంగళపల్లి గ్రామపంచాయతీ లోని వారి స్వగృహంలో కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువతో సన్మానించి ఘనంగా నిర్వహించారు. అనంతరం బుధవారం మాజీ వైస్ ఎంపీపీ అనంత రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి.రేవతి రెడ్డి సురేందర్ రెడ్డి.శ్రీకాంత్ రెడ్డి.వెంకట్ నర్సింహ రెడ్డి.కొండల్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత అని రంగాలలో రాణించాలి



## వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన
## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చల్లా సురేందర్ రెడ్డి
## ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్

కడ్తాల్, జనవరి 15, (ప్రజా కలం)

కడ్తాల్ మండలంలోని చల్లంపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ ని చల్లంపల్లి గ్రామ నాయకులతో కలసి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చల్లా సురేందర్ రెడ్డి బీజేపీ నాగర్ కర్నూల్ జిల్లా కన్సిల్ సభ్యులు శ్రీశైలం గౌడ్ గుర్కా మలే ప్రవీణ్ గౌడ్ మలే రమేష్ గౌడ్ చల్లా దామోదర్ రెడ్డి గుర్కా శ్రీశైలం నారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఫైనల్ కావడంతో మొదటి ప్రజ్ గా సురేందర్ రెడ్డి గారు ఇవ్వడం జరిగింది. చల్లా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ వాలీబాల్ టోర్నమెంట్ చల్లంపల్లి గ్రామంలో గుర్కా శివ జై బీమ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

టోర్నమెంట్ పెట్టడం సంతోష కారమైనా వైషమని. చదువుతో పాటు క్రీడాలలో ముందు ఉండాలని గడం శివ వరప్రసాద్ అయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ మాజీ సర్పంచ్ నరేందర్ చల్లా వేణుగోపాల్ రెడ్డి రాయికంటి సుధాకర్ ప్రవీణ్ గౌడ్

## ఈ నెల 26న అమలు చేసే
# పతాకాలపై అవగాహన.

**– మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి.**





మహేశ్వరం, జనవరి 15,(ప్రజా కలం):

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఈ నెల 26 నుంచి కొన్ని పతకాలు అమలు చేస్తుందని మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి, ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రభుత్వం ఈ నెల 26న అమలు చేసే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించిన వాటిపై అవగాహన కల్పించారు. అవగహన సమావేశంలో మహేశ్వరం తహశీల్దార్ సైదులు, డిప్యూటి తహశీల్దార్ నవత, ఎంపిఓ రవీందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగమణి, ఏపీఓ. పరిమళ, ఏపీఎం. సత్యనారాయణ, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సేర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.



# హైదరాబాద్‌కు గిరాకీ నై

**ఢిల్లీ :** వచ్చే ఏడాది మార్చిదాకా హైదరాబాద్‌లో 25 శాతం ఆఫీస్ స్పేస్ ఖాళీగానే ఉండొచ్చని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఐసీఆర్ఏ అంచనా వేస్తున్నది. డిమాండ్‌కు మించి మార్కెట్‌లోకి కొత్తగా ఆఫీస్ స్పేస్ వస్తున్నదని ఐసీఆర్ఏ ప్రతినిధి అనుపమ రెడ్డి చెప్తున్నారు. ఇదిలావుంటే గోద్రేజ్ ప్రాపర్టీస్ హైదరాబాద్‌లో తమ తొలి హౌజింగ్ ప్రాజెక్టును ప్రకటించింది. కోకాపేట్‌లో 3 ఎకరాల్లో ప్రీమియం రెసిడెన్షియల్ ప్రాజెక్టును తెస్తున్నది.

## ఈ ఏడాది వారికే ఎక్కువ జీతాలు



ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరూ.. జీతాలు ఎప్పుడెప్పుడు పెరుగుతాయా అని ఎదురుచూస్తూ ఉంటారు. అయితే ఈ ఏడాది ఉద్యోగులకు సగటున 9.4 శాతం పెంపు (హైక్) ఉండే అవకాశం ఉంటుందని, HR కన్సల్టింగ్ సంస్థ మెర్సెర్ టోటల్ రెమ్యూనరేషన్ సర్వే వెల్లడించింది. గత ఐదేళ్లుగా ఉద్యోగుల జీతాలు పెరుగుతూనే ఉన్నాయని పేర్కొంది. 2020లో ఉద్యోగుల వేతనాలు 8 శాతం పెరిగాయి. ఈ ఏడాది 9.4 శాతం పెరగనున్నట్లు అంచనా. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, కన్స్యూమర్ గూడ్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్, మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమోటివ్, ఇంజినీరింగ్ వంటి విభిన్న పరిశ్రమలతో విస్తరించి ఉన్న భారతదేశంలోని 1,550 కంటే ఎక్కువ కంపెనీలను సర్వే చేసి.. జీతాల పెంపు గురించి మెర్సెర్ టోటల్ రెమ్యూనరేషన్ సర్వే ప్రస్తావించింది. ఎలక్ట్రిక్ వాహనాల పెరుగుదల, ప్రభుత్వం నేతృత్వంలోని 'మేక్ ఇన్ ఇండియా' చొరవ కారణంగా ఆటోమోటివ్ రంగం రోజు రోజుకి అభివృద్ధి చెందుతోంది. కాబట్టి ఈ రంగంలో జీతాలు 8.8 శాతం నుంచి 10 శాతం వరకు పెరగవచ్చు. ఆ తరువాత స్థానంలో మ్యానుఫ్యాక్చరింగ్, ఇంజినీరింగ్ విభాగాలు ఉన్నాయి. ఈ రంగాల్లోని ఉద్యోగులకు జీతాలు జీతాలు 8 శాతం నుంచి 9.7 శాతం వరకు పెరగవచ్చు. జీతాలను మాత్రమే కాకుండా.. ఈ ఏడాది 37 శాతం సంస్థలు విభిన్న రంగాలలో.. ఉద్యోగులను కూడా పెంచుకోవడానికి చూస్తున్నట్లు సమాచారం. వివిధ అంశాలలో నైపుణ్యం కలిగిన వారికే ఎక్కువగా ఉద్యోగాలు లభించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో సుమారు 11.9 శాతం ఉద్యోగులు స్వచ్ఛందంగా ఉద్యోగాల నుంచి వైదొలిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ సంవత్సరం కొన్ని సంస్థలు ప్రతిభను ఆకర్షించడానికి, టర్నోవర్‌ను తగ్గించడానికి.. శ్రామికశక్తి డిమాండ్‌లను పరిష్కరించేందుకు కావలసిన ప్రయత్నాలను చేస్తున్నాయి.

# ఐఫోన్ 16పై భారీ డిస్కౌంట్‌లు..

## ధర ఎంత తగ్గిందంటే..!



రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా ఫ్లిప్‌కార్ట్ (Flipkart) నిర్వహిస్తున్న తన మాన్యుమెంటల్ సేల్‌లో ఐఫోన్ 16 (iphone 16) పై భారీ డిస్కౌంట్‌లు అందిస్తోంది. దాంతో వినియోగదారులు ఈ సేల్‌లో ఐఫోన్ 16పై భారీ డిస్కౌంట్‌లు పొందే అవకాశం ఉంది. 'ఐఫోన్ 16' 128GB మోడల్ ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్ యాప్, వెబ్‌సైట్‌లో రూ.67,999కి అందుబాటులో ఉంది. అయితే ఈ ఆఫర్ ఫ్లిప్‌కార్ట్ ప్లస్, ప్రీమియం సభ్యులకు మాత్రమే వర్తిస్తుంది. నాన్‌మెంబర్స్‌కు అయితే ఈ ఐఫోన్ రూ.69,999కు లభిస్తుంది. ఈ ఐఫోన్‌పై ఫ్లిప్‌కార్ట్ డిస్కౌంట్ ఆఫర్‌తోపాటు ఎంపిక చేసిన బ్యాంక్ డిస్కౌంట్లు కూడా పొందవచ్చు. బ్యాంక్ డిస్కౌంట్‌లు కలుపుకుని రూ.64,499కే ఈ ఫోన్‌ను సొంతం చేసుకోవచ్చు. ఎంపిక చేసిన బ్యాంక్ ఆఫర్‌లతో రూ.3,500 వరకు అదనపు తగ్గింపును పొందొచ్చు. మీరు ఫ్లిప్‌కార్ట్ ప్లస్/ప్రీమియం సభ్యులు అయితే ఐఫోన్ 16 బేస్ మోడల్ రూ.64,499కే వస్తుంది. నాన్‌మెంబర్స్ ఈ ఫోన్‌ను రూ.66,499కి పొందవచ్చు.

### ఫోన్ ప్రత్యేకతలు

ఈ ఐఫోన్‌లో 6.1 అంగుళాల OLED స్క్రీన్ ఉంటుంది. అదేవిధంగా 2556 x 1179 పిక్సల్స్ రిజల్యూషన్‌ను కలిగి ఉంది. డెన్సిటీ విషయానికొస్తే 460 ppi పిక్సెల్. వాటర్, స్ప్లాషెస్, డస్ట్ ప్రొటెక్షన్‌తో ఈ ఐఫోన్ IP68 రేటింగ్‌తో వస్తుంది. ఫొటోలు తీసేందుకు, వీడియోలను రికార్డ్ చేసేందుకు ఈ ఫోన్ త్వరిత కెమెరా యాక్సెస్‌ను అందిస్తుంది. 48MP ఫ్యూజన్ కెమెరా ఉంది. ఇందులో 2x టెలిఫోటో లెన్స్, 12MP అల్ట్రావైడ్ కెమెరా ఉన్నాయి. ఇది సెల్ఫీల కోసం/1.9 ఎపర్చర్‌తో 12MP ట్రూడెప్త్ ఫ్రంట్ కెమెరా కూడా ఉంది. వీటితోపాటు ఈ ఫోన్‌లో ఆడియో మిక్స్ వంటి కొత్త ఆడియో ఎడిటింగ్ టూల్స్, ఫోన్ ఫొటో, వీడియో క్యాప్చర్ సపోర్ట్, క్యాప్చర్ తర్వాత ఆడియో ఎడిటింగ్ టూల్స్ కూడా ఉన్నాయి. ఈ ఫోన్ మెషిన్ లెర్నింగ్ ద్వారా నాయిస్‌ను తగ్గించగలదు. ఇది బ్యాక్‌గ్రౌండ్ నాయిస్‌ను తగ్గిస్తుంది. వీడియోగ్రఫీకి ఇది ఒక గ్రేట్ ఆప్షన్. A18 బయోనిక్ చిప్ ఆధారితమైన ఈ ఐఫోన్ పనితీరును మెరుగుపరచడానికి యాపిల్ ఇంటెలిజన్స్ సెకండ్ జనరేషన్ 3నానో మీటర్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు.



# కేంద్ర మంత్రికి మెటా క్షమాపణలు

మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ చేసిన పొరపాటుకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కు సంస్థ క్షమాపణలు చెప్పింది. 2024 లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి మార్క్ జుకర్‌బర్గ్ చేసిన వ్యాఖ్యలపై కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కమిటీకి సారథ్యం వహిస్తున్న డాక్టర్ నిషికాంత్ దూబే నేతృత్వంలోని ప్యానెల్ మెటాకు సమన్లు జారీ చేయాలని యోచించినట్లు ఇటీవల వార్తలొచ్చాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు జరిగిన ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో మెటా సీఈఓ చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. కోవిడ్ 19 మహమ్మారిని నిర్వహించడంలో భారత ప్రభుత్వం విఫలమైందని జుకర్‌బర్గ్ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో అన్నారు. దాంతో ప్రస్తుత ప్రభుత్వం 2024 ఎన్నికల్లో విజయం సాధించబోదని చెప్పారు. ఎన్నికల ఫలితాలు వచ్చాక ఈ అంశంపై అప్పట్లో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందిస్తూ మార్క్ జూకర్‌బర్గ్ మాటలు తప్పని రుజువైందన్నారు. ప్రజలు తమ పార్టీకే స్పష్టమైన మెజార్టీ అందించారని చెప్పారు. జూకర్‌బర్గ్ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని ఆరోపించారు. కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కమిటీకి నేతృత్వం వహిస్తున్న డాక్టర్ దూబే ప్రజాస్వామ్య దేశంలో ఖచ్చితమైన సమాచారం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. 'ఈ తప్పుడు సమాచారాన్ని వ్యాపింప చేసినందుకు కమిటీ మెటాపై చర్య తీసుకోవాలని చూస్తుంది. ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా తప్పుడు సమాచారం దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది. ఈ పొరపాటుకు ఆ సంస్థ భారత పార్లమెంటుకు, ఇక్కడి ప్రజలకు క్షమాపణలు చెప్పాలి' అని దూబే అన్నారు. ఈ వ్యవహారంపై మెటా స్పందించింది.మెటా పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ శివంత్ తుక్రాల్ కంపెనీ సీఈఓ చేసిన తప్పుకు క్షమాపణలు కోరారు. కంపెనీకి భారత్ ఎంత ప్రాముఖ్యమైందో పునరుద్ఘాటించారు. 'అధికారంలో ఉన్న అనేక పార్టీలు 2024 ఎన్నికల్లో తిరిగి విజయం సాధించవనే మార్క్ వ్యాఖ్యలు అనేక దేశాలకు వర్తిస్తుంది. కానీ, భారత్ అందుకు మినహాయింపు. ఈ అనుకోని పొరపాటుకు మేం క్షమాపణలు కోరుతున్నాం. కంపెనీకి భారత్ ఎంతో ప్రాముఖ్యమైంది' అని తుక్రాల్ అన్నారు.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL




## యుద్ధనౌకలు, జలాంతర్గామిలను ప్రారంభించిన ప్రధాని మోదీ

**ముంబై:** దేశంలో అధునాతన యుద్ధనౌకలు ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను జాతికి అంకితం చేశారు ప్రధాని నరేంద్ర మోదీ. ముంబైలోని నావల్ డాక్‌యార్డ్‌లో బుధవారం నౌకలను మోదీ ప్రారంభించారు. ఈ యుద్ధనౌకలతో భారత నేవీ బలం మరింత పెరగనుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలన్న లక్ష్యసాధన దిశగా భారత్ ముందుకు సాగుతోంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ..ప్రపంచంలో బలమైన శక్తిగా భారత్ మారుతోంది. భద్రమైన సముద్ర మార్గాల కోసం ప్రయత్నిస్తున్నాం. ఈ మూడు మేడిన్ ఇండియా. మేము విస్తరణవాదంతో కాదు.. వికాసవాదంతో పనిచేస్తాం. రక్షణ రంగంలో మేకిన్ ఇండియా ఆవిష్కృతం అవుతోందన్నారు. అలాగే, వన్ ఎర్త్.. వన్ ఫ్యామిలీ.. వన్ ఫ్యూచర్. ఈ మూడు యుద్ధ నౌకలు భారత్‌కు మరింత శక్తినిస్తాయి అని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ కార్గో మార్గాలను భారత్ కాపాడుతోంది. నేవీ బలోపేతం వల్ల ఆర్థిక ప్రగతి కూడా కలుగుతుందన్నారు. ఐఎన్ఎస్ సూరత్.. పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధనౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధనౌకలో అధునాతన ఆయుధ సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం.



# చంద్రబాబుకు బిగ్ రిలీఫ్

## చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని పిటిషన్.. పిటిషన్ కొట్టేసిన సుప్రీంకోర్టు



**ఢిల్లీ, మహా :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు సుప్రీంకోర్టులో ఉరట లభించింది. స్కిల్ డవలప్ మెంట్ కేసులో సుప్రీం కోర్టు సానుకూలంగా స్పందించింది. ఈ కేసులో చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీం కోర్టు కొట్టి వేసింది. బుధవారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు స్కిల్ డవలప్ మెంట్ కేసులో ఇప్పటికే చార్జిషీట్ దాఖలైన నేపథ్యంలో బెయిల్ రద్దు విషయంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరంలేదని, బెయిల్ రద్దు అంశంలో తాము కల్పించుకోలేమని పేర్కొంది. అయితే అవసరమైన సందర్భాలలో విచారణకు సహకరించాల్సి ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడుకు సుప్రీంకోర్టు సూచించింది. చంద్రబాబునాయుడు బెయిల్ రద్దు చేయాలని గత ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టి వేసింది. ఈ మేరకు జస్టిస్ బేలా ఎం త్రివేది నేతృత్వంలోని సుప్రీంకోర్టు బెంచ్ బుధవారం తీర్పును వెలువరించింది. సీఎం చంద్రబాబునాయుడు తరఫున న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదనలను వినిపించారు.

ఏపీలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న సమయంలో స్కిల్ డవలప్ మెంట్ కేసు వెలుగులోకి వచ్చింది. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబుపై అభియోగాలు నమోదయ్యాయి. ఇదే అభియోగంపై అప్పట్లో నంద్యాల పర్యటనలో ఉన్న చంద్రబాబును 9 సెప్టెంబర్ 2023న అరెస్టు చేశారు. సీఐడీ విచారణ అనంతరం చంద్రబాబును రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. దాదాపు 52 రజుల పాటు జైల్లో ఉన్న చంద్రబాబునాయుడు అక్టోబర్ లో విడుదలయ్యారు. హైకోర్టు బెయిల్ మంజూరుపై అప్పట్లోనే వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు చంద్రబాబుకు మంజూరు చేసిన బెయిల్ ను రద్దు చేయాలని అభ్యర్థించింది. దీనిపైన బుధవారం విచారణ జరిపిన జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ఆ బెయిల్ రద్దు పిటిషన్ ను కొట్టి వేస్తూ సీఎం చంద్రబాబుకు ఊరటను కలిగిస్తూ తీర్పును వెలువరించింది. అయితే కేసు విచారణకు సహకరించాలని చంద్రబాబునాయుడును కోర్టు ఆదేశించింది.

### జర్నలిస్ట్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం

మరోవైపు చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలంటూ ఇంప్లీడ్ పిటిషన్ వేసిన జర్నలిస్టు మీద సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీకేం సంబంధమంటూ ప్రశ్నించింది. సంబంధం లేని వ్యవహారాల్లో పిటిషన్ ఎలా వేస్తారని మండిపడింది. ఇంకోసారి ఇలాంటివి పునరావృతం అయితే తీవ్ర పరిణామాలు ఉంటాయంటూ జస్టిస్ బేలా త్రివేది జర్నలిస్టును హెచ్చరించారు. అలాగే ఇంప్లీడ్ పిటిషన్ కొట్టివేశారు. చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని ఇంటర్‌లొకేటరీ అప్లికేషన్ దాఖలు చేసిన స్వర్ణాంధ్ర పత్రిక విలేఖరి బాలగంగాధర్ తిలక్. బెయిల్ వ్యవహారాల్లో మూడో వ్యక్తి (థర్డ్ పార్టీ) ఎందుకు ఉంటారని ప్రశ్నించిన ధర్మాసనం. సంబంధ లేని బెయిల్ వ్యవహారాల్లో పిటిషన్ ఎలా వేస్తారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన జస్టిస్ బేలా త్రివేది. ఇది ఇంకోసారి జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని విలేఖరిని హెచ్చరించిన ధర్మాసనం.

# పార్కింగ్ స్థలం ఉంటేనే కారు కొనుగోలు

## లేకపోతే నో రిజిస్ట్రేషన్

### మహారాష్ట్ర ప్రభుత్వం కొత్త రూల్



**ముంబై, మహా :** పెరుగుతున్న వాహనాల రద్దీని అరికట్టడానికి కొత్త ప్రతిపాదనను తెరపైకి తీసుకువచ్చింది మహారాష్ట్ర ప్రభుత్వం. కారు కొనుగోలు చేయాలంటే ముందుగా కారు పార్కింగ్ స్థలాన్ని చూపించాలన్న నిబంధనను అమలు చేయాలని భావిస్తోంది. పార్కింగ్ స్థలం ఉన్న వారికి మాత్రమే కార్లు అమ్మాలనే నిబంధనలను అమలులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు మహారాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్. కార్లు కొనుగోలు చేసేటప్పుడు కొనుగోలు దారులు పార్కింగ్ స్థలానికి సంబంధించిన పత్రాలు సమర్పించాలని.. త్వరలో ఈ నిబంధన అమల్లోకి వస్తుందన్నారు. ఈ ప్రతిపాదనపై ప్రజల నుంచి విమర్శలు వచ్చే అవకాశం ఉందంటూ మధ్య తరగతి ప్రజలు కార్లు కొనుగోలు చేయకూడదని తాము చెప్పట్లేదన్నారు. కారు కొనుగోలు చేయాలనుకుంటే అందుకు అనుగుణంగా తగిన పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కారు పార్కింగ్ అనేది పెద్ద సమస్యగా మారిందని, అనేక చోట్ల రోడ్లపైనా, గల్లీలలో కార్లను పార్క్ చేయడం ద్వారా మిగతా కార్ల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. అంతే కాకుండా స్థానికులు కూడా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసమే పార్కింగ్ స్థలం ముందుగా ఏర్పాటు చేసుకుని తర్వాతే కారు కొనుగోలు చేయాలని కోరుతున్నామన్నారు.



# సీఎం అతిషిపై బీజేపీ నేత వివాదాస్పద వ్యాఖ్యలు

**ఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఢిల్లీలో నేతల విమర్శలు హద్దు మీరుతున్నాయి. ఈ క్రమంలోనే ఢిల్లీ సీఎం అతిషిపై బీజేపీ సీనియర్ నేత రమేష్‌బిదూరి తాజాగా చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. నాలుగేళ్లుగా ఢిల్లీ సమస్యలను పట్టించుకోని అతిషి ఎన్నికలు సమీపించిన వేళ ఓట్ల కోసం ఢిల్లీ వీధుల్లో జింకలా పరుగెడుతున్నారని బిదూరి అన్నారు. ఢిల్లీ ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. నగరంలో వీధుల పరిస్థితి చూస్తే ఈ విషయం అర్థమవుతుందన్నారు. గడిచిన నాలుగేళ్లలో అతిషి ఎప్పుడూ ఈ సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ అడవిలో జింకలా ఢిల్లీ వీధుల్లో ఆమె తిరుగుతున్నారని బిదూరి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అతిషి మర్లెనా తన తండ్రిని మార్చి అతిషి సింగ్‌గా మారిందని గత వారం కూడా బిదూరి అతిషిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా, రాజకీయ ప్రత్యర్థులపై వివాదాస్పద కామెంట్లు చేయడం బిదూరికి సర్వసాధారణమైపోయింది. బీఎస్పీ నేత డానిష్ అలీని దూషించడం మొదలు.. ఎంపీ ప్రియాంకా గాంధీపైనా వ్యాఖ్యలు చేసి వివాదానికి కారణమయ్యారు. దీనిపై బీజేపీ అధిష్టానం ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేసినట్లు ప్రచారం జరిగింది. ఢిల్లీ ఎన్నికల్లో కల్కాజి నియోజకవర్గంలో సీఎం అతిషిపై బీజేపీ తరఫున బిదూరి పోటీ చేస్తుండడం గమనార్హం.



### విదేశీ మహిళ ఒడిలో గణేశుడు..

## బ్యూటీ ఆఫ్ సనాతన్

దేశంలో ఎవరిని కదిపినా, ఎక్కడ చూసినా కుంభమేళాకు సంబంధించిన సంగతులే వినిపిస్తున్నాయి. అలాగే మహా కుంభమేళాకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా విదేశీ భక్తుల ఫోటోలు, వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. వీటిలో ఒక విదేశీ మహిళా భక్తురాలి ఫోటో అందరినీ ఆకట్టుకుంటోంది. వైరల్ అవుతున్న ఈ ఫోటోలో ఒక విదేశీ మహిళ శాలువా కప్పకుని, తన చేతులతో గణేశుని విగ్రహాన్ని పొదివి పట్టుకుంది. ఫొటోను చూడగానే గణేశునికి అమ్మప్రేమ అందిస్తున్న మాతృమూర్తిలా ఆమె కనిపిస్తోంది. ఈ ఫోటోను ఇన్‌స్టాగ్రామ్‌లోని sarcasticschool_ అనే ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఫోటో కింద '2025 మహాకుంభ్‌లో గణేశుడి విగ్రహంతో విదేశీ మహిళ' అని ఉంది. ఈ ఫొటోను చూసిన ఒక యూజర్ కాంమెంట్ బాక్స్‌లో 'బ్యూటీ ఆఫ్ సనాతన్' అని రాశారు.









## మారుమూల ప్రాంతాల్లో రైల్వే మౌలిక సదుపాయాలను

# పరిరక్షించడంలో ఎదుర్కొంటున్న సవాళ్లు

**హైదరాబాద్, జనవరి 15 (ప్రజాకలం ప్రతినిధి):** భారతీయ రైల్వేలు దేశానికి జీవనాడి లాంటివి మరియు ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద & అత్యంత క్లిష్టమైన రైలు నెట్‌వర్క్‌లలో ఒకటి. ప్రయాణికుల రవాణా, సరుకు రవాణాలో కీలక పాత్ర పోషిస్తోంది. ఏది ఏమైనప్పటికీ, దాని మౌలిక సదుపాయాలను, ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో పరిరక్షించడం అనేది ప్రత్యేకమైన సవాళ్లను అందిస్తుంది. ప్రయాణీకులకు మరియు సరుకు రవాణాకు రైల్వే ఆస్తుల భద్రత, కార్యాచరణ సామర్థ్యాన్ని నిర్వహించడానికి, విధ్వంసాన్ని నివారించడానికి మరియు అంతరాయాల ప్రమాదాన్ని తగ్గించడానికి చాలా అవసరం. ఈ వ్యాసంలో, మారుమూల ప్రాంతాలలో రైల్వే మౌలిక సదుపాయాలను కాపాడటంలో రైల్వే రక్షణ దళం ఎదుర్కొంటున్న ప్రాథమిక సవాళ్లను మేము అన్వేషిస్తాము.

భౌగోళిక సవాళ్లు: మారుమూల ప్రాంతాలు తరచుగా క్లిష్టమైన భూభాగాలు, అడవులు, పర్వతాలు మరియు ఎడారులు వంటి ముఖ్యమైన భౌగోళిక అడ్డంకులను కలిగిస్తాయి. ఈ స్థానాలను సాధారణంగా చేరుకోవడం చాలా కష్టం. దీని వలన రైల్వే లైన్‌లను సమర్థవంతంగా గస్తీ చేయడం కష్టమవుతుంది. భూభాగం కరుకుదనం కూడా ఆలస్యం కావచ్చు ఏదైనా విధ్వంసం లేదా భద్రతా ఉల్లంఘన విషయంలో భద్రతా సిబ్బంది లేదా అత్యవసర ప్రతిస్పందన బృందాలను మోహరించడం. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూ మరియు కాశ్మీర్ మరియు మధ్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో ఇది సమస్యాత్మకమైనది. ఇక్కడ ట్రాక్‌లు దట్టమైన అడవులు మరియు కొండ ప్రాంతాల గుండా వెళతాయి. అంతేకాకుండా, వంతెనలు, సొరంగాలు మరియు స్టేషన్లు వంటి కొన్ని రైల్వే అవస్థాపనలు కొండచరియలు, వరదలు లేదా భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలకు గురయ్యే మారుమూల ప్రాంతాల్లో ఉన్నాయి. దీనివల్ల మానవ ముప్పుల నుండి రక్షించడమే కాకుండా, అటువంటి సవాలుతో కూడిన పరిస్థితుల్లో మౌలిక సదుపాయాల మన్నిక మరియు సమగ్రతను నిర్ధారించడం కూడా ఒక సవాలుగా మారుతుంది..

అంతర్జాతీయ సరిహద్దులకు సామీప్యత: బనిహాల్ వంటి అనేక మారుమూల రైల్వే స్థానాలు , నిశ్చింతపూర్ (త్రిపుర), దిమాపూర్ మరియు జుబ్జా అంతర్జాతీయ సరిహద్దులకు సమీపంలో ఉన్నాయి. సరిహద్దుల స్మగ్లింగ్, తిరుగుబాటు స్పిల్‌ఓవర్ మరియు పొరుగు దేశాలతో దెబ్బతిన్న సంబంధాలు రైల్వే కార్యకలాపాలు మరియు భద్రతను నేరుగా ప్రభావితం చేస్తాయి.

రైల్వే కార్యకలాపాల గురించి పరిమిత స్థానిక అవగాహన: స్థానిక జనాభా తరచుగా రైల్వే కార్యకలాపాలపై పరిమిత అవగాహన కలిగి ఉంటుంది. ఇది అనుకోకుండా అంతరాయాలకు దారితీస్తుంది. అదనంగా, స్థానికులు రైల్వే ఉద్యోగులు మరియు కాంట్రాక్టర్ల నుండి అద్దెకు తీసుకోవడం వంటి పద్ధతులను అవలంబించవచ్చు. కేబుల్స్, సిగ్నల్స్ మరియు ట్రాక్‌లతో సహా రైల్వే ఆస్తులకు నష్టం వాటిల్లడం సర్వసాధారణం, మరియు మారుమూల ప్రాంతాలలో వాటి పునరుద్ధరణకు సమయం పడుతుంది మరియు వనరులు అవసరం.



రాజకీయ మరియు సామాజిక సున్నితమైన అంశాలు : మారుమూల ప్రాంతాలలో రైల్వే ప్రాజెక్టులు తరచుగా భూ సేకరణ వివాదాలు, పర్యావరణ ఆందోళనలు లేదా సామాజిక-రాజకీయ సమస్యల కారణంగా స్థానిక సమాజాల నుండి ప్రతిఘటనను ఎదుర్కొంటాయి. ఈ ఉద్రిక్తతలు భద్రతాపరమైన ముప్పుగా మారవచ్చు.

శాంతిభద్రతలకు చెందిన ఆందోళనలు: మారుమూల ప్రాంతాలు తరచుగా సామాజిక వ్యతిరేక అంశాలు, తిరుగుబాటు గ్రూపులు మరియు ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలకు గురవుతాయి, ఇవి జాతీయ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడం లేదా రాజకీయ అస్థిరతను సృష్టించడం వంటి వివిధ ప్రయోజనాల కోసం కీలకమైన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవచ్చు. తరచుగా అంతర్జాతీయ సరిహద్దులు లేదా సంఘర్షణ ప్రాంతాలకు సమీపంలో ఉన్న ఈ ప్రాంతాలు దాడులకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఉదాహరణకు, ఈశాన్య

ప్రజా కలం
ప్రత్యేకం..

రాష్ట్రాలు, జమ్మూ మరియు కాశ్మీర్, జార?ండ్, ఛత్తీస్‌గఢ్‌లలో తిరుగుబాటు పీడిత ప్రాంతాలు మొదలైనవి మిలిటెంట్ గ్రూపులచే రైల్వే ట్రాక్‌లు, స్టేషన్లు మరియు రైళ్లపై తరచుగా దాడులు జరిగాయి. ఉదాహరణకు, 2021లో చక్రధర్‌పూర్ డివిజన్‌లోని సోనువా-లోటాపహార్ సెక్షన్‌లోని రైల్వే ట్రాక్‌పై రెండు పేలుళ్లు సంభవించాయి, ఆ తర్వాత 2023లో అదే డివిజన్‌లోని డెర్వాన్-పోసోయిటా సెక్షన్‌లో మరో పేలుడు సంభవించింది. ఈ మూడు ప్రదేశాలు జార?ండ్ రాష్ట్రంలో ఉన్నాయి. ఈ సమూహాల ఉనికి కారణంగా ప్రయాణీకులు మరియు రైల్వే కార్మికుల భద్రతను నిర్ధారించడం రైల్వే అధికారులకు కష్టతరం చేస్తుంది. పట్టాలు తప్పడం, పేలుళు సంభవించే అవకాశం ఉన్నందున, అటువంటి కార్యకలాపాలను అరికట్టడానికి మెరుగైన నిఘా మరియు లక్షిత ప్రతిఘటనలు అవసరం..

మారుమూల ప్రాంతాలలో రైల్వే మౌలిక సదుపాయాలు విధ్వంసం మరియు దొంగతనాలకు చాలా అవకాశం ఉంది. రిమోట్ స్టేషన్లు, ట్రాక్‌లు మరియు సిగ్నలింగ్ పరికరాలు స్క్రాప్ మెటల్ దొంగలు మరియు రాగి వైరింగ్, రైల్వే సిగ్నల్స్ మరియు ఇతర విలువైన భాగాల వంటి భాగాలను విచ్ఛిన్నం చేసే విధ్వంసకారులకు ప్రధాన లక్ష్యాలు. ఇది సేవలకు అంతరాయం కలిగించడమే కాకుండా మరమ్మతులు మరియు భర్తీలలో గణనీయమైన ఖర్చులను కూడా కలిగిస్తుంది. అదనంగా, ట్రాక్ ట్యాంపరింగ్ రూపంలో విధ్వంసం మరియు రైలు సేవలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తుంది. ఇటువంటి కార్యకలాపాలు చెదురుమదురుగా ఉన్నప్పటికీ, అవి విపత్కర పరిణామాలను కలిగి ఉంటాయి, ప్రత్యేకించి శీఘ్ర ప్రతిస్పందనలు కష్టంగా ఉన్న మారుమూల ప్రదేశాలలో నేరం చేసినప్పుడు.

వనరుల పరిమితులు: ఈ ప్రాంతాలు దూరంగా ఉండటం మరియు అందుబాటులో లేకపోవడం వల్ల మానవశక్తి, పరికరాలు మరియు లాజిస్టికల్ మద్దతుతో సహా వనరుల స్థిరమైన సరఫరాను నిర్ధారించడం నిరంతర సవాలుగా మిగిలిపోయింది.

పేలవమైన టెలికమ్యూనికేషన్ మరియు అనుసంధానం : అనేక మారుమూల రైల్వే ప్రదేశాలలో, కమ్యూనికేషన్ మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందలేదు. ఇది నిజ-సమయ పర్యవేక్షణ, సమన్వయం మరియు అత్యవసర సమయంలో ప్రతిస్పందన శీఘ్రతను అడ్డుకుంటుంది.



సంక్లిష్టత వంతెనలు మరియు సొరంగాల కారణంగా: మారుమూల రైల్వే ప్రాజెక్టులలో అనేక వంతెనలు మరియు సొరంగాలు ఉండటం వలన సంక్లిష్టతను మరింతగా పెంపొందిస్తుంది. ఈ నిర్మాణాలు విధ్వంసానికి చాలా హాని కలిగి ఉంటాయి మరియు స్థిరమైన పర్యవేక్షణ మరియు ప్రత్యేక భద్రతా చర్యలు అవసరం.

సింగిల్-లైన్ సెక్షన్ లు : ఈ స్థానాల్లో ఎక్కువ భాగం సింగిల్-లైన్ సెక్షన్ లు. ఈ ప్రాంతాలలో ఏదైనా అంతరాయం ఏర్పడితే మొత్తం రాకపోకలు నిలిచిపోతాయి తద్వారా గణనీయమైన జాప్యాలు, ఆర్థిక నష్టాలు మరియు ప్రభావిత జనాభాలో అశాంతి ఏర్పడే అవకాశం ఉంది.

స్థానిక సంఘాల సమన్వయం మరియు స్థానిక మద్దతు లేకపోవడం:

అనేక మారుమూల ప్రాంతాలలో, భద్రతా ప్రమాదాలను గుర్తించడంలో మరియు వాటిని నిరోధించడంలో స్థానిక సంఘాలు కీలకమైన పాత్రధారులుగా ఉంటారు. కొన్ని ప్రాంతాలలో, రైల్వే అధికారులు మరియు స్థానిక జనాభా మధ్య నమ్మకం లేదా సమన్వయం లేకపోవడం వల్ల గూఢచార సేకరణ లేకపోవడానికి లేదా అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడానికి ఇష్టపడకపోవడానికి దారితీయవచ్చు. స్థానికుల మద్దతు లేకుండా, సంభావ్య బెదిరింపులను గుర్తించడం లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరగకుండా నిరోధించడం సవాలుగా మారుతుంది.

ఈ సవాళ్లను అధిగమించడానికి ఆర్.పి.ఎఫ్ క్రియాశీలక చర్యలు :





మారుమూల ప్రాంతాలలో రైల్వే మౌలిక సదుపాయాలను కాపాడటంలో ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి, రైల్వే రక్షణ దళం (ఆర్.పి.ఎఫ్.) దుర్బల ప్రాంతాలలో భద్రతను పెంపొందించడానికి సాంకేతికత, సహకారం, సమాజ నిశ్చితార్థం మరియు ప్రత్యేక శిక్షణను మిళితం చేసే బహుముఖ విధానాన్ని అమలు చేసింది.

మెరుగైన నిఘా మరియు పెట్రోలింగ్: ఆర్.పి.ఎఫ్ గస్తీని ముమ్మరం చేస్తుంది మరియు దుర్బల ప్రాంతాలలో సి.సి.టి.వి, ముఖ గుర్తింపు వ్యవస్థ, డ్రోన్లు, జి.పి.ఎస్ ట్రాకింగ్ సిస్టమ్, వి.ఎచ్.ఎఫ్ సెట్లు మొదలైన అధునాతన నిఘా సాంకేతికతలను ఉపయోగిస్తుంది. క్రమం తప్పకుండా ఫుట్ మరియు వెహికల్ గస్తీలు ముప్పులను ముందుగానే గుర్తించడంలో సహాయపడతాయి.

స్థానిక భద్రతా సంస్థలతో సహకారం: మారుమూల ప్రాంతాల్లో భద్రతా సమస్యలు తరచుగా రైల్వే వ్యవస్థను దాటి విస్తరించి ఉన్నాయని అర్థం చేసుకోవడం, ఆర్.పి.ఎఫ్ స్థానిక చట్ట అమలు, పారామిలిటరీతో బలమైన భాగస్వామ్యాన్ని ఏర్పరుచుకుంది. బలగాలు, మరియు తెలివితేటలు ఏజెన్సీలు. ది ఆర్.పి.ఎఫ్ వివిధ సెక్యూరిటీ మరియు ఇంటెలిజెన్స్ ఏజెన్సీల మధ్య గూఢచారాన్ని పంచుకోవడానికి మల్టీ-ఏజెన్సీ సెంటర్ (ఏం.ఏ.సి) వేదికను కూడా ఉపయోగిస్తోంది. ఈ సహకార విధానం సమాచారాన్ని సమర్థవంతంగా పంచుకోవడానికి, వనరులను సమీకరించడానికి మరియు భద్రతా సంఘటనలకు సమన్వయంతో కూడిన ప్రతిస్పందనలను అనుమతిస్తుంది.

స్థానిక సంఘాల ప్రోత్సాహం మరియు ఇంటెలిజెన్స్ సేకరణ: మారుమూల ప్రాంతాలలో, ఆర్.పి.ఎఫ్ స్థానిక సమాజాలతో కూడా సంబంధాలు ఏర్పరచుకుని విశ్వాసాన్ని పెంపొందించుకుని, నిఘా సమాచారాన్ని సేకరిస్తుంది. కమ్యూనిటీకి చేరుకునే కార్యక్రమాలు, అవగాహన ప్రచారాలు మరియు గ్రామ నాయకులతో సత్సంబంధాలను ఏర్పరచుకోవడం ద్వారా, భద్రతా ముప్పులకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని నివేదించమని ఆర్.పి.ఎఫ్ నివాసితులను ప్రోత్సహిస్తుంది. ఈ అట్టడుగు నిఘా నెట్‌వర్క్ ఆర్.పి.ఎఫ్ నివారణ చర్యలు తీసుకోవడానికి మరియు సంభావ్య దాడులు జరగడానికి ముందే వాటిని అడ్డుకోవడానికి సహాయపడుతుంది.

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం: భద్రతను మరింత మెరుగుపరచడానికి, ఆర్.పి.ఎఫ్ వేగవంతమైన ముప్పు ప్రతిస్పందనల కోసం దాని కార్యకలాపాలలో అధునాతన సాంకేతికతను సమగ్రపరచింది. ఉదాహరణకు, జమ్మూ మరియు కాశ్మీర్‌లో, చాలా సొరంగాలు ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ (ఎఫ్.ఆర్.ఎస్.)తో అనుసంధానించబడిన సి.సి. టీవి. కెమెరాలతో అమర్చబడి ఉంటాయి. అదనంగా, ఆర్.పి.ఎఫ్ సిబ్బంది వారి భద్రత మరియు కార్యాచరణ ప్రభావాన్ని మెరుగుపరచడానికి బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. అదేవిధంగా, సౌరశక్తితో పనిచేసే సి.సి.టీ.వి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు మరియు ఛత్తీస్‌గఢ్‌లోని కె. కె. లైన్ (ఈస్ట్ కోస్ట్ రైల్వే) వెంబడి వ్యూహాత్మక ప్రదేశాలలో చిన్న, మిలిటరీ-గ్రేడ్ డ్రోన్‌లను మోహరిస్తున్నారు.

ఇంకా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యక్ష ట్రాకింగ్, మూవ్‌మెంట్ మానిటరింగ్ మరియు రియల్ టైమ్ నిఘా కోసం జి. పి. ఎస్ ట్రాకింగ్ సిస్టమ్‌ని పొందడం జరిగింది. సిస్టమ్ జియోఫెన్సింగ్ , ప్లేబ్యాక్ సామర్థ్యాలు, లైవ్ మ్యాప్ వీక్షణ, ఎస్.ఓ.ఎస్. హెచ్చరికలు, ఎస్.ఏం.ఎస్. హెచ్చరికలు, కంట్రోల్ రూమ్ మెసేజింగ్, రిపోర్ట్ హిస్టరీ మరియు మ్యాప్‌లో దూర కొలత, మొత్తం కార్యాచరణ సామర్థ్యాన్ని మరియు భద్రతను మెరుగుపరుస్తుంది.

ప్రత్యేక శిక్షణ మరియు సామర్థ్యాన్ని పెంపొందించడం: మారుమూల మరియు అధిక-ప్రమాదకర ప్రాంతాలకు ప్రత్యేకమైన భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో ఆర్.పి.ఎఫ్ సిబ్బందికి క్రమం తప్పకుండా శిక్షణ ఇస్తారు. ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు తిరుగుబాటు నిరోధక పద్ధతులు, గుంపు నియంత్రణ, సంక్షోభ నిర్వహణ మరియు పేలుడు పదార్థాల నిర్వహణపై దృష్టి పెడతాయి.

ఆర్.పి.ఎఫ్ యొక్క సమగ్ర భద్రతా వ్యూహం సుదూర ప్రాంతాలలో రైల్వే మౌలిక సదుపాయాల భద్రతను నిర్ధారించడానికి చురుకైన చర్యలు, సాంకేతిక ఆవిష్కరణలు, ఇంటర్-ఏజెన్సీ సహకారం మరియు కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్‌ను మిళితం చేస్తుంది. ఈ ప్రయత్నాలు భారతదేశ రైల్వే వ్యవస్థ యొక్క స్థితిస్థాపకతను బలోపేతం చేయడమే కాకుండా, నేర మరియు ఉగ్రవాద కార్యకలాపాల వల్ల కలిగే నష్టాలను తగ్గించడం ద్వారా జాతీయ భద్రతకు దోహదం చేస్తాయి. కొనసాగుతున్న సవాళ్లు ఉన్నప్పటికీ, ఆర్.పి.ఎఫ్ యొక్క బహుముఖ విధానం దేశంలోని కీలకమైన రైల్వే నెట్‌వర్క్ యొక్క రక్షణను కొన్ని అత్యంత హాని కలిగించే ప్రాంతాలలో మెరుగుపరుస్తుంది.

భవిష్యత్ కార్యాచరణ

మారుమూల ప్రాంతాలలో రైల్వే మౌలిక సదుపాయాల భద్రత అనేది ఒక బహుముఖ సవాలు, దీనికి వ్యూహాత్మక ప్రణాళిక, బలమైన సాంకేతికత మరియు వివిధ భద్రతా సంస్థలు, స్థానిక సంఘాలు మరియు రైల్వే అధికారుల మధ్య విస్తృత సహకారం అవసరం. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్.పి.ఎఫ్) ప్రయాణీకుల భద్రత మరియు రైల్వే మౌలిక సదుపాయాలను నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తుండగా, ఈ సవాళ్లను అధిగమించడానికి సాంకేతిక ఆవిష్కరణ, వనరుల సద్వినియోగం మరియు సమాజ మద్దతు కలయిక అవసరం. ఈ సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించడానికి, మరింత సమగ్ర నిఘా వ్యవస్థలు, స్థానిక చట్ట అమలు సంస్థలతో మెరుగైన సమన్వయం మరియు మారుమూల ప్రాంతాలు ఎదుర్కొంటున్న పర్యావరణ సవాళ్లను తట్టుకోగల అధునాతన మౌలిక సదుపాయాల అవసరం ఉంది. శిక్షణ, సాంకేతికత మరియు వనరుల విస్తరణలో పెట్టుబడి పెట్టడం కొనసాగించడం ద్వారా, భారతీయ రైల్వేలు దాని మౌలిక సదుపాయాల భద్రత మరియు స్థితిస్థాపకతను పెంచుతాయి, దేశవ్యాప్తంగా ప్రయాణీకులకు మరియు సరుకు రవాణాకు సురక్షితమైన మరియు సజావుగా కార్యకలాపాలను నిర్ధారిస్తాయి.



## కార్మికులచే ముంబై నిర్మాత విఠల్ సాయన్న యాదవ్ జయంతి

ముంబై,(ప్రజా కలం ప్రతినిధి)జనవరి 15:

ముంబై మహానగరం నిర్మాణంలో గొప్ప కాంట్రాక్టర్ దివంగత విఠల్ సాయన్న యాదవ్ ప్రముఖ పాత్ర ఉందన్నది జగమెరిగిన సత్యం. ఆయనను జ్ఞాపకం చేసుకోవడం ప్రతీ కార్మికుని కర్తవ్యం. సాయన్న యాదవ్ ముంబై కోలాబ ప్రాంతలో లేబర్ గా పని చేసుకుంటూ ఓ గొప్ప కాంట్రాక్టర్ గా ఎదిగారు. అంతేకాకుండా తాను గొప్ప మానవత్వం గల వ్యక్తి. ఆయన కాంట్రాక్టర్ గా మారిన అనంతరం తన నివాసాన్ని ఆసుపత్రిగా మార్చి అడ్డా/నాకా వర్కర్లకు సేవలు అందించిన మహాపురుషులు. ఆ సమయంలో మహారాష్ట్రలో గొప్ప కాంట్రాక్టర్ లైన మహాత్మ జ్యోతిరావు పూలే, అయ్యవారు లాంటి వారి ప్రభావం సాయన్న యాదవ్ పై బలంగా పడిందని "మజ్దూర్ మజ్దూర్ భాయ్ భాయ్ మజ్దూర్ సంఘటన" అధ్యక్షులు చౌవల్ రమేష్ మాలజీ పేర్కొన్నారు. సోమవారం ఉదయం పశ్చిమ విలేపార్లే నాకా వద్ద మజ్దూర్ సంఘటన ఆధ్వర్యంలో దివంగత సాయన్న యాదవ్ 159వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆరంభంలో ఆయన చిత్రపటానికి కార్మిక లోకం పూలమాలలు వేసి చేతులు జోడించి మనసార నివాళులర్పించారు. సాయన్న యాదవ్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. చివర్లో మజ్దూర్ సంఘటన ద్వారా మీటింగ్లో పాల్గొన్న కూలీనాలీ జనానికి మిఠాయిలు పంచారు.



## రెండున్నర కిలోల నువ్వుల నూనె తాగిన ఆదివాసీ మహిళ మొక్కు తీర్చుకున్న తొడసం ఆడపడుచు

నార్నూర్, జనవరి 15 : ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని తొడసం వంశస్థుల ఆరాధ్య దైవమైన ఖాందేవుని జాతర ప్రతీఏడాది జనవరిలో సంక్రాంతి రోజున మొదలవుతుంది. ఈ జాతరలో తొడసం వంశానికి చెందిన ఆడబిడ్డ నాగుబాయి చందు మంగళవారం రెండున్నర కిలో నువ్వుల నూనె తాగి మొక్కును తీర్చుకుంది. తొడసం వంశస్థుల ఇళ్ల నుంచి పూజకు నూనెను సేకరిస్తారు. ఈ నూనెను ఆ వంశానికి చెందిన ఆడపడుచు తాగి మొక్కు తీర్చుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. ఈ జాతరకు మహారాష్ట్ర, జార?ండ్, ఛత్తీసగఢ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో జనాలు వస్తారు.




BAJAJ BEYOND
JAMNALAL BAJAJ AWARDS

నామినేషన్లు ఆహ్వానించబడుతున్నాయి

47వ జమ్నాలాల్ బజాజ్ జాతీయ మరియు అంతర్జాతీయ అవార్డులు – 2025 గాంధియన్ 'వారియర్ల' కొరకు



నిర్మాణాత్మక కార్యకలాపాల కొరకు జాతీయ అవార్డ్

మహాత్మా గాంధీ యొక్క నిర్మాణాత్మక కార్యక్రమాలకు సంబంధించి అభివృద్ధి కి దేనిలోనైనా లేదా అన్నిటిలో మద్దతును అందించడానికి, గ్రామీణ భారతంలో ఆత్మవిశ్వాసం కల సమాజాన్ని కల్పించడానికి.

**ఆ మహామనిషి –** భారతదేశపు స్వాతంత్ర్య ఉద్యమానికి పూర్తిగా తనుకుతానుగా మనసు, శరీరం మరియు ఆత్మను అంకితం చేసిన మహానుభావులలో జమ్నాలాల్ బజాజ్ కూడా ఉన్నారు. మహాత్ము గాంధీని నిర్మాణాత్మక కార్యక్రమాలను అమలు పరచడంలో, పదాలను క్రియాత్మక పనులుగా మలచడానికి జమ్నాలాల్ బజాజ్ తనకు తాను అంకితం అయ్యారు, అది ఖాధీ, దళితుల–సంక్షేమం, మహిళల ఉద్ధరణ, వ్యాపారంలో నైతిక విలువలు లేదా గోసేవ ద్వారా పశు సంపదను సంరక్షించుకోవడం ఇలా ఏ కార్యక్రమం అయినా సరే. ఎంతలాగా అంటే మహాత్మా గాంధీ ఆయనను తన ''ఐదవ పుత్రుని''గా దత్తత తీసుకున్నారు.

**అవార్డులు –** జమ్నాలాల్ బజాజ్ గారి పరోపకారం చేయాలనే దృష్టిని మరియు గాంధీ గారి గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సిద్ధాంతాన్ని ప్రోత్సహించడానికి మరియు దానికి ప్రచారం చేయడానికి, జమ్నాలాల్ బజాజ్ ఫౌండేషన్ నాలుగు అవార్డులను నెలకొల్పింది, ఇది సంబంధిత రంగాలలో అత్యంత ప్రతిష్టాత్మకమైనవిగా భావించబడుతున్నాయి.

ప్రతి అవార్డు కలిగి ఉంటుంది
నగదు బహుమతి ₹ 20 లక్షలు | ట్రోఫీ | సైటేషన్



గ్రామీణ అభివృద్ధి కొరకు శాస్త్రీయ పరిజ్ఞానం మరియు సాంకేతిక పరిజ్ఞానం కొరకు జాతీయ అవార్డ్

గ్రామీణ ప్రజల ఆర్థిక, సామాజిక, మరియు పర్యావరణ సంబంధిత అభివృద్ధి ఫలితాలను అందజేసిన అనుసరించగల, భరాయించగల, ప్రతిరూపాన్ని సబబైన అట్టడుగు సాంకేతిక పరిజ్ఞానాలు ద్వారా మద్దతు తెల్పడం కొరకు.



మహిళలు మరియు పిల్లల అభివృద్ధి మరియు సంక్షేమం కొరకు జాతీయ అవార్డ్

కేవలం మహిళలకు మాత్రమే.
మహిళలు మరియు పిల్లల కొరకు విద్య, నిపుణతలో శిక్షణ, ఆరోగ్యసంరక్షణ, సాహిత్యం, జీవనోపాధి కార్యకలాపాలు, సంపూర్ణాభివృద్ధి, న్యాయవాదం మొదలయిన వాటికి మద్దతు కొరకు.



భారతదేశం వెలుపల గాంధీ విలువలను ప్రోత్సహించడానికి అంతర్జాతీయ అవార్డ్

కేవలం విదేశీయులకు మాత్రమే.
భారతదేశం వెలుపల శాంతి కొరకు దృష్టిపెట్టడం, అహింస, ప్రకృతి మరియు నైతిక ధర్మంతో మానవ జీవితపు సామరస్యత విషయాలకు మద్దతు కొరకు.

నామినేషన్స్ కొరకు 16 రోజులు ఉన్నది

జాతీయ మరియు అంతర్జాతీయ అవార్డులకు – 31 జనవరి, 2025
ఆన్‌లైన్‌లో సమర్పించడానికి : www.jamnalalbajajawards.org/nomination-forms
మరిన్ని వివరాల కొరకు : www.jamnalalbajajfoundation.org; www.jamnalalbajajawards.org
www.bajajgroup.company; www.bajajbeyond.co.in
ఇమెయిల్ : nominations@jamnalalbajajfoundation.org

మరిన్ని వివరాల కొరకు సంప్రదించండి: కార్యదర్శి, జమ్నాలాల్ బజాజ్ ఫౌండేషన్,
2వ అంతస్తు, బజాజ్ భవన్, జమ్నాలాల్ బజాజ్ మార్గ్, 226 నారిమన్ పాయింట్, ముంబాయి–400021, ఇండియా
టెలి: 91–22–69424200 ఎక్స్‌టెన్షన్: 122/124/125/126


## పతంగులు ఎగురవేస్తూ వేర్వేరు ప్రాంతాల్లో నలుగురి మృతి

సరదాల సంక్రాంతి కొన్ని కుటుంబాలకు విషాదాన్ని మిగిల్చింది. పతంగులు, మాంజాలు యమపాశాలుగా మారి నలుగురిని పొట్టనబెట్టుకోగా.. పలువురు మెడ భాగాల్లో మాంజా కోసుకుని, తీవ్ర గాయాలపాలయ్యారు. పోలీసుల కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా మదన్నూర్‌కు చెందిన చింతల్‌వార్ మాధవరావు(60) ఏడాదిగా మెహిదీపట్నం మార్కండేయనగర్‌లో ఉంటున్నారు. తాము అద్దెకుంటున్న భవనం నాలుగో అంతస్తు పైన కొందరు యువకులు సంక్రాంతి సందర్భంగా గాలిపటాలను ఎగురవేస్తుండగా.. చూడడానికి వెళ్లారు. గాలిపటాలను చూస్తూ.. కిందపడ్డారు. తీవ్ర గాయాలపాలైన మాధవరావును ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతిచెందారు. జిల్లెలగూడ మిథిలానగర్‌కు చెందిన బీజేపీ నేత కె.మహేశ్‌యాదవ్(39) మంగళవారం సాయంత్రం ఇంటిపైన గాలిపటం ఎగురవేస్తూ.. ప్రమాదవశాత్తు కిందపడ్డారు. తలకు తీవ్ర గాయాలవ్వడంతో అక్కడికక్కడే మృతిచెందారు. యాదాద్రి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలుకు చెందిన జూపల్లి నరేందర్(48) మంగళవారం తన సోదరుడి డాబాపై పతంగి ఎగురవేస్తూ.. ప్రమాదవశాత్తు కిందపడ్డారు. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని గుల్జార్ మార్కెట్‌కు చెందిన హుజైఫ్(10) అనే బాలుడు బుధవారం భవనంపై గాలిపటం ఎగురవేస్తూ ప్రమాదశాత్తు కింద పడ్డాడు. ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. లంగర్‌హౌస్ ట్రాఫిక్ పోలీసస్టేషన్ కానిస్టేబుల్ ఏర్పుల బాలరాజు మంగళవారం బైక్‌పై నారాయణగూడ ఫ్లైఓవర్ పైనుంచి వెళ్తుండగా.. మెడకు మాంజా తగిలి తీవ్రగాయాలపాలయ్యారు. హైదరాబాద్ పాతనగరంలోని లలిత్‌బాగ్‌కు చెందిన ఎస్.రామచంద్రన్ విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గాలిపటాన్ని తీసుకునే ప్రయత్నంలో విద్యుదాఘాతానికి గురయ్యాడు. 50% కాలినగాయాలతో ఆయన పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. యాదగిరిగుట్ట మండలం గోధుమకుంటలో నారాయణ, ఆయన భార్య వీరమణి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా.. మాంజా తగిలి గాయాలపాలయ్యారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సైలాని బాబాకాలనీకి చెందిన జావేద్ అనే యువకుడు బైక్‌పై వెళ్తుండగా.. చైనా మాంజా తగిలి మెడపై తీవ్ర గాయాలయ్యాయి. కత్తితో కోసినట్లు మెడ తెగడంతో.. 30 కుట్లు వేసినట్లు వైద్యులు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలంలో డబ్బా రఘు అనే బాలుడి మెడకు చైనా మాంజ చుట్టుకుని తీవ్ర గాయమైంది. ఇదే జిల్లాలో మోర్తాడ్ మండలం తిమ్మాపూర్‌లో గుజ్జేటి ప్రవీణ్, కొత్తగూడంలో ఒకరు, విద్యానగర్ కాలనీ వద్ద దంపతులు ద్విచక్రవాహనాలపై వెళుతుండగా.. మాంజా తగిలి గాయాలపాలయ్యారు.


దశదినకర్మ



స్వస్తిశ్రీ క్రోధి నామ సం॥ తేది: 04 -1-2025 పుశ్య శు॥ పంచమి శనివారం రోజున మ॥ గం॥ 03:30 ని॥లకు మా తండ్రి గారైన
కీ॥శే॥ బక్క శంకరయ్య గౌడ్ గారు
స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము
తేది: 16-01-2025 గురువారం రోజున
మా తండ్రి గారి పెద్దకర్మ కార్యక్రమం నిర్వహిస్తున్నాము
కావున తామెల్లరు విచ్చేసి మా తండ్రి గారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని కోరుచున్నాము.

కీ॥శే॥ బక్క శంకరయ్య గౌడ్ గారు
మరణం : 04-01-2025
సహపంక్తి భోజనం మ॥ 1 గం॥ లకు జరుపబడును

మా స్వగృహం పలివెల మునుగోడు

భార్య : బక్క పార్వతమ్మ

ఆహ్వానించువారు:
కుమారులు - కోడళ్ళు
కుమార్తెలు - అల్లుడులు
మనుమళ్ళు



# ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత

**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్**

సిఐటియు డివైఎఫ్ఐ మహిళా సంఘం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ మండలం సుభాష్ నగర్ డివిజన్ ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీల్లో మహిళలు ఎక్కువ మంది పాల్గొని జయప్రదం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పసుల అంజయ్య హాజరయ్యారై మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సిఐటియు, డివైఎఫ్ఐ, మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మన దేశంలో మహిళల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నారు. మనంమదరం ఐక్యంగా ఉండి హక్కులను కాపాడుకోవాలి దేశంలో మహిళలపై అత్యాచార్యులు బాలికలపైన హత్యలు విపరీతంగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగాలు లేకపోవడంతో డ్రగ్స్ కు అలవాటై చెడు దారి చూస్తున్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను బిజెపి కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను నాలుగు కోట్ల కింద తీసుకొచ్చి 12గంటల డ్యూటీ పెట్టడం అన్యాయమన్నారు. కనీస వేతనం అమలు చేయడం లేదు, కాబట్టి కార్మికులందరూ ఏకమైన హక్కులను కాపాడుకోవాలని పిలుపు ఇచ్చారు. మహిళలు తమ హక్కులను కాపాడుకోవాలని ఐక్యమత్యంగా ఉండి అఖిల భారత మహిళా సంఘాలు మాత్రమే మహిళల పక్షం ఉందన్నారు. మన సమస్యలను మనమే పరిష్కరించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఏ.నాగరాజు కుత్బుల్లాపూర్ మహిళా సంఘం అధ్యక్షురాలు ఆర్.స్వాతి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఎండి. పాషా, డివైఎఫ్ఐ నాయకులు, సుభాష్ నగర్ డివిజన్ కమిటీ సభ్యులు రవి తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా జన్మదిన వేడుకలు

**అడ్డగూడూర్/జనవరి 15(ప్రజాకలం ప్రతినిధి)**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేసారపు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా కేకు కట్ చేసి మిఠాయి పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్, పి.ఎ.సి.ఎస్ చైర్మెన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, డిసిసి కార్యదర్శి నిమ్మనగోటి జోజి, మెర్సీ ఇంటర్నేషనల్ ఫౌండర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటికాల చిరంజీవి, టీపిసిసి రాష్ట్ర నాయకులు బాలెంల సైదులు, మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమయ్య, పాశం సత్యనారాయణ, ఆసర్ల బీరుమల్లు గోలి రాంరెడ్డి,మంటిపల్లి గంగయ్య, బాలెంల సురేష్, మేకల పవన్, దప్పు వెంకన్న, మందుల సోమన్న, జనార్ధన్, నరేష్, మచ్చగిరి, సూర్య కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# CM రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**అడ్డగూడూర్/జనవరి15(ప్రజాకలం ప్రతినిధి)**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం వెల్దేవి గ్రామానికి చెందిన రాచకొండ సతీశ్ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స తీసుకోగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచకొండ సతీశ్ గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం విజ్ఞప్తి చేయగా... ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన CM రిలీఫ్ ఫండ్ చెక్ ని లబ్ధిదారుడు రాచకొండ సతీశ్ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుంభం రామలింగయ్య,గజ్జి లింగయ్య పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం

వలిగొండ జనవరి 15 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర 5 లక్షల నిధులతో,అలాగే ఆయన వ్యక్తిగత సహాయకులు నల్లామాస ధనుంజయ్ గౌడ్ 2 లక్షల రూపాయల తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను నల్లామాస ధనుంజయ్ గౌడ్ గ్రామ యువకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన ఊరుకు సేవ చేయాలనే సంకల్పంతో, గ్రామ ప్రజల ఆరోగ్యం,శారీరక దృఢత్వం,కోసం వ్యాయామం చేసేందుకు ఓపెన్ జిమ్ ను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నిధులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ఓపెన్ జిమ్ ను సద్వినియోగం చేసుకోని గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు..



# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**-విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన**

**మెర్సి ఇంటర్నేషనల్ ఆర్గనైజర్ ఫౌండర్ టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి**

అడ్డగూడూర్ జనవరి 15 (ప్రజా కలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కీ'శే"కుమారి మెర్సీశ్రీ 15వ జయంతి సందర్భంగా మెర్సీ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ వారి సహకారంతో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెర్సి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ చైర్మన్ ఇటికాల లత-చిరంజీవి హాజరయ్యారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రైజ్ మనీ అందజేశారు.

అలాగే ముగ్గుల పోటీలు పాల్గొన్న 45 మంది ఆడపడుచులందరికీ వ్యక్తిగత బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ మా నుండి భౌతికంగా దూరమైన కానీ తన జ్ఞాపకాలు మా మదిలో ఎప్పటికీ నిలిచిపోతాయి అని మా పాప మెర్సీ పేరిట ఒక సంస్థను ఏర్పాటు చేసి ఈ రాష్ట్రంలో ఎంతోమంది పేద ప్రజలకు సేవలు అందించడం నిరుపేద విద్యార్థులకు మాకు తోచిన ఆర్థిక సహాయాలు అందిస్తూ ముందుకు సాగుతున్న సంస్థ మాది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అడ్డగూడూరు మండల అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్, బ్యాంకు చైర్మెన్ న్ కొప్పుల నిరంజన్ రెడ్డి, , డిసిసి జిల్లా కార్యదర్శి నిమ్మగోటి జోజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం సత్యనారాయణ, బాలెంల సైదులు, శ్రీనివాస్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు చిప్పలపల్లి పరుశరాములు, గంగయ్య, మహిళా కాంగ్రెస్ నాయకురాలు వినోద, వియాల లక్ష్మి, నాయకులు బాలెంల సురేష్, మేడబోయిన శ్రీను, జనార్ధన్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మేకల పవన్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్య

**వలిగొండ జనవరి 15 ప్రజాకలం:**

తండ్రి కొడుకును మందలించడంతో మనస్తాపంతో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం



మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామానికి చెందిన మీసాల తరుణ్ (22) ఇంటికి ఆలస్యంగా వచ్చాడని తండ్రి మందలించడంతో మానసికంగా కుంగిపోయి, మంగళవారం రాత్రి అదే గ్రామానికి చెందిన మీసాల గోపాల్ వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు,స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో అప్పటికే మృతి చెందినట్లు, కొడుకు మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై యుగేందర్ తెలిపారు.

# అధికారులకు అవగాహన సమావేశం

**ఇబ్రహీంపట్నం, జనవరి 15, (ప్రజా కలం ):**

యాచారం మండల కేంద్రంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ , ఆత్మీయ




భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి పాల్గొని మాట్లాడుతూ.... గ్రామాల్లో ఈ నెల 26 నుంచి జరగనున్న లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అయ్యప్ప, ఆయా శాఖల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడల పోటీలు

## కోనాపూర్ మాజీ ఉపసర్పంచ్ అందె రాజిరెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి15.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని కోనాపూర్ మాజీ ఉప సర్పంచ్ అందె రాజిరెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాపూర్ లో సంక్రాంతి పండగ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నీని ఆయన ప్రారంభించారు. టోర్నీలో గెలుపొందిన విజేతలకు ఐదువేల నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలు సమైక్యతను పెంపొందిస్తాయని ఆటల్లో గెలుపోటములు సహజమన్నారు. ప్రతి సంవత్సరం గ్రామంలో యువకులను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తానని తెలిపారు. అనంతరం గ్రామ యువకులు ఆయనను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి


**-సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ్మ**



**భూదాన్ పోచంపల్లి: జనవరి 15,(ప్రజా కలం ప్రతినిధి)**

ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. బుధవారం భూదాన్ పోచంపల్లి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి 28 తేదీ వరకు నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర మహాసభలు, 25వ తేదీన నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని " వాల్ పోస్టర్ " ను ఆవిష్కరించినారు. అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నా అక్కడ ఆ ప్రజల పక్షాన నికరంగా పోరాడే పోరుకెరటం సిపిఎం పార్టీ నేనని అన్నారు. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదని ఉద్యోగాల కోసం యువత, గిట్టుబాటు ధరకోసం రైతులు, కనీస కూలి కోసం వ్యవసాయ కూలీలు, అనేక సమస్యలతో సంఘటిత ఆ సంఘటిత కార్మికులు, ఆదరణ లేక వృత్తిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారిని నమ్మించిన గత పాలకులు నేటి పాలకులు వారి సమస్యలను పరిష్కారంలో మాత్రం చిత్తశుద్ధితో పనిచేయడంలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా భూమి, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, సాగు, తాగునీరు, ఉపాధి, విద్యా, వైద్యము లాంటి సమస్యలతో సతమతమవుతున్నారని ఆ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మహాసభలలో చర్చించి ప్రజా ఉద్యమాల రూపొందించి ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరాడెందుకు సిద్ధమవుతున్నామని నర్సింహ తెలియజేశారు.

మహాసభల సందర్భంగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బృందాకరత్, కామ్రేడ్ బి.వి. రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం తదితర కేంద్ర, రాష్ట్ర నాయకత్వం పాల్గొంటున్నారని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు వద్దేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, సిపిఎం నాయకులు రామసాని అనిల్ రెడ్డి, ఉప్పునూతల యాదగిరి, ఎస్.కే. అలీ, ముషం శివ, సీతా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం

**ఇబ్రహీంపట్నం, జనవరి 15, (ప్రజాకలం ):**

యాచారం మండల పరిధిలోని నజ్దిక్ సింగారంలో చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షుడు వన్నవాడ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ హాజరై సుకన్య మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వలన సంస్కృతి, సంప్రదాయాలు కాపాడబడతాయని తెలిపారు. విలువలు పెంపొందుతాయని అన్నారు. అనంతరం ముగ్గులపోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బాల్రెడ్డి, శ్రీనివాస్ చారి, లక్ష్మారెడ్డి, రాఘవేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సాయిరెడ్డి, శివారెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాజీవన్ రెడ్డి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడే కేఎస్ఎన్ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం...

ఎల్లారెడ్డి జనవరి 15 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన గల వెంచర్లో ఈ నెల 16, 17న స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్ నేడు ప్రారంభం కానుంది. రెండు రోజులపాటు జరిగే ఈ కబడ్డీ టోర్నమెంట్ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు కుడుముల సత్యనారాయణ తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల కబడ్డీ క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 51,000, రెండో బహుమతిగా 21,000 మూడో బహుమతిగా 11,000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అలాగే క్రీడాకారులకు మధ్యాహ్న భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు ఆయన




తెలిపారు. క్రీడాకారులు అధిక సంఖ్యలో హాజరై కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## ప్రజా కలం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్.ఐ డి.నాగరాజు

అడ్డగూడూర్ జనవరి 15 (ప్రజాకలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండల కేంద్రంలో ప్రజాకలం తెలుగు దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన అడ్డగూడూరు మండల ఎస్ ఐ నాగరాజు . అనంతరం ఎస్ ఐ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్య లను ప్రభుత్వాలకు తెలియజేస్తూ ప్రజాసంక్షేపంలో కీలక భూమిక పోషించేది పత్రిక విలేకరులేనని అన్నారు. ప్రజలకు మేలు చేసే విధంగా పత్రికలు పనిచేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్యాంప్రసాద్, అడ్డగూడూరు మండల విలేకరులు నీర్మాల సందీప్ , చింత సుధాకర్, బాలెంల పరుశరాములు , నిర్మాల వెంకటేశ్వర్లు, బాలెంల జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## జయగిరి లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రమాణ స్వీకారం

మల్కాజిగిరి,జనవరి15,(ప్రజా కలం ప్రతినిధి)

గౌతమ్ నగర్ డివిజన్ జయగిరి లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ బాలరాజు యాదవ్,బోర్డ్ మెంబర్స్ గా కొమురయ్య మేకల రాము,పంతులు రఘు కిరణ్ చార్యులులను ఈవోలు రమాదేవి మోహన్ రెడ్డి బుధవారం ఆలయం వద్ద ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



హనుమంతరావు కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని వారి సూచన మేరకు ప్రమాణ స్వీకార కార్యక్రమం కమిటీ ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు వైనలా ప్రవీణ్ రామచందర్,కన్నె మల్ల నాగరాజు,ఫరీద్,గుండా నిరంజన్,సత్యనారాయణ, పరమేశ్,పాండు,సానాది శంకర్,కుట్టి శ్రీనివాస్ యాదవ్, శంకర్,గ్యార ప్రవీణ్,లక్ష్మణ్, యాదగిరి,సుమలత యాదవ్,విజయలక్ష్మి,కనక లక్ష్మి,ఆశ,జన్నయ్య దశరథ్ ప్రభాకర్,ఎండి యూసి బాయ్,సాయి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిస్కారం లో పత్రికలది కీలక పాత్ర

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు

కూకట్ పల్లి, జనవరి 15, ప్రజా కలం ప్రతినిధి:

ప్రజా కలం తెలుగు దిన పత్రిక రూపొందించిన 2025 వ సంవత్సరం తెలుగు క్యాలండర్ ను బుధవారం అవిస్కరించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పత్రికలు ఎల్లపుడు ప్రజా సమస్యలను వెలికితిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహారించాలని, అలాగే ప్రభుత్వ పధకాలను ప్రజలకు తెలిసేలా కృషి చేయాలనీ అన్నారు.

## ఢిల్లీలో రాహుల్ గాంధీ ఖర్గే రేవంత్ రెడ్డి తో కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

న్యూఢిల్లీ (జనవరి 15): కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దేవాలయంగా భావించే కాంగ్రెస్ పార్టీ



ప్రధాన కార్యాలయాన్ని సోనియా గాంధీ రాహుల్ గాంధీ గారు మల్లికార్జున ఖర్గే కేసి వేణుగోపాల్ ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ పెద్దలు కొప్పుల రాజు మన తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి



విక్రమార్క మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ఇంచార్జి దీపదాస్ మున్షి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య గార్లతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్నేని వెంకటేశ్వరరావు పిసిసి స్పోక్స్ పర్సన్ గౌడ్ రాష్ట్ర మాదిగ హక్కుల దండోరా చీఫ్ అడ్వైజర్ కొమ్ముల బాబు గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రవిబాబు డాక్టర్ గౌతమ్ తెలంగాణ నుండి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఏ ఎస్ రావు అవార్డ్స్ కౌన్సిల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షా ఫలితాలు విడుదల

మల్కాజిగిరి,జనవరి15,(ప్రజా కలం ప్రతినిధి)

డాక్టర్ ఏఎస్ రావు అవార్డ్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో 9,10 తరగతి విద్యార్థులకు డిసెంబర్ 29న 34వ సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష ఫలితాలను సంస్థ కార్యాలయంలో కౌన్సిల్ కన్వీనర్ డాక్టర్ జి ఎస్ వి ఆర్ కె చౌదరి,కార్యదర్శి కే రామరాజు,ఉపాధ్యక్షులు కే లక్ష్మణరాజు, సంయుక్త కార్యదర్శులు సి చంద్ర శేఖరం,వైవి సుబ్బారావు ఇతర కార్యవర్గ సభ్యులు ఎం టి కె హరినాథ్ లతో కలిసి విడుదల చేశారు. ఈ పరీక్షలకు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 214 విద్యార్థులు అర్హత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమ ద్వితీయ తృతీయ ర్యాంకర్ల వివరాలను



ఆయన వెల్లడించారు. తొమ్మిదవ తరగతిలో ప్రథమ ర్యాంకు సూర్యాపేటకు చెందిన కొమ్ము కార్తికేయ,ద్వితీయ ర్యాంకు సూర్యాపేటకు చెందిన వలువుల వైష్ణవి, తృతీయ ర్యాంక్ సూర్యాపేటకు చెందిన రామరాజు వెంకట్ సాయి ప్రణవ సాధించారు. పదవ తరగతిలో ప్రథమ ర్యాంకు రాజమండ్రి కు చెందిన కశ్యప వంశీ ఇళ్ల,ద్వితీయ ర్యాంకు రాజమండ్రి కు చెందిన పూజేంద్ర వడ్లమూడి, తృతీయ ర్యాంకు సూర్యాపేటకు చెందిన యాతం ప్రజ్ఞ రెడ్డి. ఇవి కాకుండా తొమ్మిదో తరగతిలో19 ర్యాంకర్లను, పదో తరగతిలో 18 ర్యాంకర్లను ప్రకటించారు.

ఈ విద్యార్థులకు ఫిబ్రవరి 9వ తారీఖున పురస్కారం అందజేయనున్నట్లు మరియు ప్రథమ బహుమతికి 25 వేల రూపాయలు,ద్వితీయ బహుమతికి 15 వేల రూపాయలు,తృతీయ బహుమతికు పదివేల రూపాయలు అందజేయనున్నట్లు సంస్థ కార్యదర్శి కే.రామరాజు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఫిబ్రవరి 9వ తేదీన నగదు పురస్కారం మరియు సర్టిఫికెట్లు,డాక్టర్ హెూమీ జే బాబా కమ్యూనిటీ హాల్,డాక్టర్ ఎస్ రావు నగర్ లో అందజేయనున్నట్లు కార్యవర్గం తెలియజేశారు.

## సంక్రాంతి పండుగ వేడుకలో పతంగులను ఎగురవేసిన ఎమ్మెల్యే


మల్కాజిగిరి,జనవరి15,(ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యంగా మల్కాజిగిరి నియోజక వర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మర్రి రాజశేఖర్



రెడ్డి ఆకాంక్షించారు. సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలిపారు. మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సంక్రాంతి పండుగ వేడుకలో కుటుంబ సభ్యులు,శ్రేయోభిలాషులతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తన స్వగృహం బోయినపల్లిలో పతంగుల్ని ఎగురవేయడం జరిగింది.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ నాయకులు నాగేష్ ముదిరాజ్




హైదరాబాద్,జనవరి15,(ప్రజా కలం ప్రతినిధి)

సంక్రాంతి పండుగ సందర్భంగా భోలకపూర్ డివిజన్ ముషీరాబాద్ నియోజకవర్గంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి నివాసంతో కుటుంబ సభ్యులతో కలిసి పతంగులను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంజి రెడ్డి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## నూతన క్రాంతికి ఆహ్వానం తెలుగువారి 'సంక్రాంతి'


### మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



కద్తాల్, జనవరి 15, (ప్రజా కలం)

తెలుగు వారి సంప్రదాయంలో పెద్ద పండుగ అంటే సంక్రాంతి అని ఈ పండుగకు ఎంతో ప్రాముఖ్యం ఉందని కద్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. సంక్రాంతి పర్వదినాన స్థానిక శ్రీశ్రీశ్రీ భూనీలాసమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన పాలు పొంగింపు కార్యక్రమంలో గ్రామపెద్దలతో కలిసి పాల్గొన్నారు. వేద విద్వాంసులు శ్రీ మెళ్ళూరి వెంకటేశ్వర శర్మ గారి ఆధ్వర్యంలో గణపతి, విశ్వక్సేన,సూర్య అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు పాలుపొంగించి భక్తులకు తీర్థ,ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి సంస్కృతిని ప్రతిబింబించే విధంగా భోగభాగ్యాలతో, సిరిసంపదలను కురిపిస్తూ, కొత్త కాంతులను వెదజల్లుతూ, కొత్త ధాన్యాలు ఇంటికి చేరుకునే వేళ, ప్రతి ఇంటా ఎంతో శోభాయమానంగా ఈ మూడు రోజుల పండగ జరుపుకోవాలని అన్నారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, దేశవిదేశాల నుంచి తెలుగు వారు పల్లెకు చేరుకునే ఏకైక పండుగ సంక్రాంతి అంటే అతిశయోక్తి కాదు అని అన్నారు. సంక్రాంతి పర్వదినాన గ్రామ పెద్దలతో కలిసి వేద విద్వాంసులు వెంకటేశ్వర శర్మ , ఆలయ అర్చకులు శ్రీధర్ పంతులు, శ్రీమన్నారాయణ, శ్రీనివాసులు లను శాలువాలతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పాలాది ఆంజనేయులు,మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ, మాజీ వార్డు సభ్యులు బాచిరెడ్డి నరేందర్ రెడ్డి,గ్రామ పెద్దలు గూడూరు జంగారెడ్డి, సిరిగిరి బ్రహ్మచారి,గూడూరు సాయిరెడ్డి,గూద రాములు, గుద్దేటి వెంకటేష్ గుప్తా,ప్రభులింగం, ఆంజనేయులు,బాచిరెడ్డి రవీందర్ రెడ్డి,అమృతం పాండు,బాచిరెడ్డి అశోక్ రెడ్డి, కంటేకార్ వెంకటేష, నర్సిరెడ్డి,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



### స్థానిక సంస్థల్లో 42 శాతం వెంటనే అమలు చేయాలి..

## చేయని పక్షంలో యుద్ధమే

### -అవ్వారు వేణు డిమాండ్....

మునుగోడు జనవరి 15 (ప్రజాకలం ప్రతినిధి):

స్థానిక సంస్థలకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని కామారెడ్డి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని ఓబీసీ పొలిటికల్ జాక్ చైర్మన్ డా. అవ్వారు వేణు కుమార్ అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం అమలుకై కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అవ్వారు వేణు కుమార్ మాట్లాడుతూ... రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బీసీలకు తమ వాటా దక్కటం లేదని ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు స్థానిక సంస్థలకు ఇచ్చిన హామీ 42 శాతం తమ వాటాను దక్కించుకునే విధంగా ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అలాగే ఆయా పంచాయతీలలో వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా జనరల్ స్థానాలలో బీసీలు నిలబడి అత్యధిక శాతం బీసీలు గెలిచే విధంగా మా ప్రయత్నంలో ఇది ఒక భాగం అని, బీసీలు రాజ్యాధికారాన్ని పొందడమే మా ముందున్న లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు కోట్ల వాసుదేవ్, సదస్సు కోఆర్డినేటర్, ఓబిసి పొలిటికల్ జేఏసీ కో – కన్వీనర్ కో ఎస్బిఎన్ చారి, ముత్యాల యాదవ్, శివ, మల్లేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అనాజీపూర్ ఎడ్లబండ్లతో ఊరేగింపు.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 15.

రాయపోల్ మండల పరిధిలోని అనాజిపూర్ గ్రామంలో గత రెండు రోజుల నుండి గ్రామ శివారులో ఉన్న బయ్యా అన్న గుండ్ల వద్ద, దుర్గమ్మ ఆలయాల చుట్టూ ఎడ్లబండ్లు ఊరేగించి జాతరను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని చిన్న పెద్ద అనే తేడా లేకుండా దుర్గమ్మ దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేసి ఎడ్లబండ్లను ప్రత్యేకంగా పూలతో అలంకరించి ఊరేగించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు.



Corp[redacted]Gemini Colony, [redacted]istanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

P[redacted]lakonda Ramakris[redacted]rs, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H[redacted]y, Nizamabad-50300[redacted]akrishna, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com